తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656



సంపుటి :03, సంచిక :33 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం జులై 28, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


## ఏపీలో పెట్టుబడులకు పెద్ద ఎత్తున అవకాశాలు!

### సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు



**అమరావతి, జులై 27(తెలుగు వెలుగు):** సింగపూర్ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలువురు ప్రముఖులను కలిశారు. భారత హైకమిషనర్ డాక్టర్ శిల్పక్ ఆంబులేతో పాటు టౌన్‌షిప్ గ్లోబల్ లీడ్ లో చేర్ ఎక్, ఎవర్‌సెండై ఇంజినీరింగ్ ఎక్స్‌క్యూటివ్ చైర్మన్ టాన్ శ్రీ డాటో ఎ.కె. నాథన్‌తో సమావేశమయ్యారు. మిగతా2లో...

# కొత్త ఆలోచనలుంటే నాకు పంపండి..

### - మన్‌కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ..!



**న్యూ ఢిల్లీ, జులై 27(తెలుగు వెలుగు):** ప్రధాని నరేంద్ర మోదీ నెలవారీ కార్యక్రమం 'మన్ కీ బాత్' 124 ఎపిసోడ్‌లో జాతినుద్దేశించి మాట్లాడారు. విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని.. అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఇటీవల శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్‌కు వెళ్లి.. భూమిపైకి చేరుకోగానే దేశమంతా ఆనందంతో, గర్వంతో నిండిపోయిందని మోదీ పేర్కొన్నారు. చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన మిగతా2లో...



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జర్నలిస్ట్ రానా అయ్యూబ్..

**హైదరాబాద్, జులై 27(తెలుగు వెలుగు):** ప్రముఖ దర్యాప్తు జర్నలిస్ట్, రచయిత రానా అయ్యూబ్ నేడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. భారతదేశం సంబంధించిన రాజకీయ, సామాజిక అంశాలపై రాసే తన తదుపరి పుస్తకానికి సంబంధించిన సమాచారం సేకరణలో భాగంగా ఈ సమావేశం జరిగినట్లు సమాచారం. వాషింగ్టన్ పోస్ట్ అభిప్రాయ మిగతా2లో...

## ఖమ్మం, కొత్తగూడెం అభివృద్ధిపై ఉపముఖ్యమంత్రి భట్టి సమీక్ష..



**ఖమ్మం, జులై 27(తెలుగు వెలుగు):** భద్రాద్రి కొత్తగూడెం (ఉమ్మడి ఖమ్మం) జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, వర్షాకాలం నేపథ్యంలో తలెత్తిన సమస్యలపై సమీక్షను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిర్వహించారు. ఈ సమీక్ష ఆదివారం పాల్వంచలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో జరిగింది. సమీక్షలో రాష్ట్ర మంత్రులు వాకాటి శ్రీహరి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా ఇన్‌చార్జిగా వాకాటి శ్రీహరి, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహనిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి (ఖమ్మం), జితేష్ వి పాటిల్ (భద్రాద్రి కొత్తగూడెం) మిగతా2లో...



### మనసాదేవి ఆలయంలో

## "తొక్కిసలాట"

### విషాదఘటనలో ఆరుగురు మృత్యువాత

**ఉత్తరాఖండ్: జులై 27(తెలుగు వెలుగు):** ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లోని మానసాదేవి ఆలయంలో మారణహోమం జరిగింది. ఆదివారం ఉదయం మిగతా2లో...


## కెటిఆర్ సవాలు సిద్ధమా.. నేను సిద్ధం: బండి సంజయ్



**కరీంనగర్, జులై 27(తెలుగు వెలుగు):** దేశంలో ఎక్కడా లేని రీతిలో అవినీతి, కుమ్మక్కు రాజకీయాలు తెలంగాణలో జరుగుతున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిదికి రూ.1,137 కోట్ల అమృత కాంట్రాక్ట్ ఇచ్చిందని కెటిఆర్ విమర్శించారు. అంతేకాక.. బిజెపి ఎంపి సిఎం రమేశ్‌కు రూ.1,660 కోట్ల రోడ్డు కాంట్రాక్ట్ కట్టబెట్టిందని ఆయన ఆరోపించారు. దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. బిఆర్ఎస్ మిగతా2లో...

## ప్రభుత్వం నడపడానికి దమ్ముండాలి


### తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుంది: కెటిఆర్



**భూపాలపల్లి, జులై 27(తెలుగు వెలుగు):** భూపాలపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన సభలో మాట్లాడిన కేటీఆర్, రైతులకు ఎంతో మేలు చేసిన కేసీఆర్ హయాంలో రూ.70 వేల కోట్ల మేర రైతుబంధు సాయం అందించామన్నారు. కానీ ఇప్పుడు ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే రైతుబంధు వర్తిస్తోందని ఆయన ఆరోపించారు. తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ కొనసాగుతుందని కేటీఆర్ మిగతా2లో...

## కాంగోలో చర్చి ప్రాంగణంలో దాడి..

### - 21 మంది మృతి



**కాంగో, జులై 27(తెలుగు వెలుగు):** తూర్పు కాంగోలో దారుణం చోటు చేసుకుంది. ఇస్లామిక్ స్టేట్ ప్రేరేపిత తిరుగుబాటుదారులు కొమండలోని క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. పలు ఇళ్లు, దుకాణాలను తిరుగుబాటుదారులు తగలబెట్టారు. తెల్లవారు ఝామున 1 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. ఈ దాడికి పాల్పడింది అల్లైడ్ డెమొక్రాటిక్ ఫోర్స్‌కు మిగతా2లో...

## కలాం ఆలోచనలు యువతకు స్ఫూర్తిదాయకం..

### - మిస్సైల్ మ్యాన్‌కు మోదీ నివాళి..!



2లో

## బ్యాంకుల నిర్వచనం మారింది

### టెక్నాలజీని మిళితం చేస్తూ మార్పుకు అనుగుణంగా సేవలు

### దేశార్థిక వ్యవస్థలో సహకార బ్యాంకుల పాత్ర కీలకం

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### అగ్రసేన్ బ్యాంక్ అమీర్ పేట్ బ్రాంచ్‌ను ప్రారంభించిన మంత్రి



**హైదరాబాద్, జులై 27(తెలుగు వెలుగు):** ఒకప్పుడు బ్యాంకులంటే కేవలం డబ్బుల డిపాజిట్, విత్‌డ్రా మాత్రమే అనుకునేవారని, కానీ ఇప్పుడా నిర్వచనం మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఖాతాదారుల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా టెక్నాలజీని మిళితం చేస్తూ మార్పులను మిగతా2లో...

## సమాజాభివృద్ధి ప్రతి పౌరుని సామాజిక బాధ్యత

### - విధులు, బాధ్యతలను నిర్వర్తిం చకుండా హక్కులను అనుభవిం చలేరు

### - 'హెచ్ ఎన్ ఎస్ చికిత్సాలయ్' ప్రారంభోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




**హైదరాబాద్, జులై 27(తెలుగు వెలుగు):** సమాజాన్ని అభివృద్ధి చేయడం సమాజంలోని ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. అందులో భాగంగా వివిధ వర్గాల సంఘాలు, స్వచ్ఛంధ సేవా సంస్థలు ఎవరి శక్తి మేరకు వారు సేవా కార్యక్రమాలను కొనసాగించాలన్నారు. హర్యాణా నాగరిక్ సంఘ్ (హెచ్.ఎన్.ఎస్) వారి సభ్యులతో పాటు మిగతా2లో...

# కొత్త ఆలోచనలుంటే నాకు పంపండి..

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం పిల్లలు సైతం స్పేస్‌సైన్స్‌పై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇన్‌స్పైర్ మనక్ అభియాన్ గురించి ప్రధాని మాట్లాడారు. ఈ పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ప్రతి విద్యార్థి ఓ కొత్త ఆలోచనతో వస్తారని.. ఇప్పటి వరకు ఇందులో లక్షలాది మంది చేరారన్నారు. చంద్రయాన్-3 విజయం తర్వాత ఈ సంఖ్య రెట్టింపయ్యిందని చెప్పారు. భారత్‌లో ఐదేళ్ల క్రితం దేశంలో 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. దీన్ని ఎలా జరుపుకుంటారు? కొత్త ఆలోచనలను నమో యాప్ ద్వారా తనకు తెలియజేయాలని కోరారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారన్నారు. ఇటీవలి ఇంటర్నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌లో దేవేష్ పంకజ్, సందీప్ కూచి, దేవదత్ ప్రియదర్శి, ఉజ్వల్ కేసరీలు మెడల్స్ సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చారన్నారు. అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో భారత విద్యార్థులు మూడు బంగారు, రెండు వెండి, ఒక కాంస్య పతకాన్ని గెలిచారన్నారు.ముంబయిలో వచ్చే నెల జరుగబోయే ఆస్ట్రానమి, ఆస్ట్రోఫిజిక్స్ ఒలింపియాడ్ జరుగునుందని చెప్పారు. ఇది అతిపెద్ద ఒలింపియాడ్ అవుతుందన్నారు. భారత్ ఇప్పుడు ఒలింపిక్స్, ఒలింపియాడ్‌లో ముందుకెళ్తోందన్నారు. యునెస్కో 12 మరాఠా కోటలను ప్రపంచవారసత్వ స్థలాలుగా గుర్తించిందని.. ఇందులో 11 మహారాష్ట్రలో, ఒకటి తమిళనాడులో ఉన్నాయన్నారు. సల్హేర్ కోటలో మొఘలులు ఓడిపోయారని.. ఛత్రపతి శివాజీ మహారాజ్ శివనేరిలో జన్మించారన్నారు. ఖండేరిలో సముద్రం మధ్యలో ఒక కోట ఉందని.. శత్రువు ఆయనను ఆపాలని కోరుకున్నా.. శివాజీ మహారాజ్ అసాధ్యాన్ని సాధ్యం చేశాడని తెలిపారు. ప్రతాప్‌గఢ్ కోటలో అఫ్జల్ ఖాన్ ఓడిపోగా.. విజయదుర్గ్‌లో రహస్య సొరంగాలున్నాయని.. ఛత్రపతి శివాజీ మహారాజ్ దూరదృష్టికి ఈ కోట సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. తాను రాయ్‌గఢ్ సందర్శించిన సమయంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం ముందు నమస్కరించే అవకాశం తనకు లభించిందని తెలిపారు.

# మనసాదేవి ఆలయంలో "తొక్కిసలాట"

(మొదటి పేజీ తరువాయి)

చోటు చేసుకున్న ఘోర విషాద ఘటనలో ఆరుగురు మృత్యువాత పడ్డారని అధికారులు తెలిపారు. దర్శనానికి భారీగా భక్తులు తరలిరా వడంతో తొక్కిసలాటకు దారితీసిన ఈ ఘటనలో ఇప్పటి వరకూ ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోగా పలువురికి తీవ్రగాయాలయ్యాయి.శ్రావణమాసంలో కన్వర్ యాత్రికు లు పవిత్రగంగా జలాలను తీసుకె ళ్లేందుకు హరిద్వార్‌కు తరలివస్తుండడం, ఈ సమయంలో గంగా తీరం భక్తులతో నిండిపోవడం అనవా యితీ. నదికి సమీపంలోని కొండపై ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకోవడం కూడా తెలిసిందే. ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ మానసాదేవి ఆలయంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. హరిద్వార్‌లోని మానసాదేవి ఆలయంలో ఆదివారం ఉ దయం ఈ తొక్కిసలాట ఘటన చో టుచేసుకుంది. ఈ దుర్ఘటనలో ఆ రుగురు భక్తులు ప్రాణాలు కోల్పో గా పలువురు గాయపడ్డారు. గాయపడినవారిలో కొందరి పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇక, శ్రావణమాసం కావడంతో అమ్మవారి దర్శనానికి భక్తులు పోటె త్తారు. దీంతో మెట్లమార్గం వద్ద తొక్కిస లాటకు దారితీసింది. ప్రమాదం గురించి సమాచారం అం దుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ లు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయ పడిన వారిని హుటాహుటిన చికిత్స కో సం ఆసుపత్రికి తరలిం చారు. ఆలయానికి వెళ్లే రోడ్డులోని మెట్లపై చోటు చేసుకుంది. గ ర్వాల్ డివిజన్ క మిషనర్ వినయ్ శంకర్ పాండే మాట్లాడుతూ ప్రమాదం లో ఆరుగురు మృతిచెందినట్టు ధ్రువీకరించారు. మానసాదేవి ఆలయంలో భారీగా భక్తులు తరలి రావడంతో ఈ ఘటన జరిగిందని ఆయన తెలిపారు. తాను ప్రస్తుతం సంఘటన స్థ లానికి వెళ్తున్నట్టు కూడా చెప్పారు. శ్రావణ మాసం కావడంతో ఆల యానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రావణంలో హరిద్వార్‌లోని గంగా తీరంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కన్వర్ యాత్రికు లు సైతంగంగా నది నుంచి పవిత్ర జలాన్ని తీసుకెళ్లేందుకు ఇక్కడ కు వస్తారు.ఇదిలా ఉంటే ఈ ఘటనపై ఉత్తరా ఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు.తొక్కిసలాటపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన సహాయక చర్యలు వేగవంతం చే యాలని స్థానిక పోలీసులు, అధికా ర యంత్రాంగాన్ని ఆదేశించారు. "హరిద్వార్ లోని మానసా దేవి ఆల య మెట్ల మార్గంలో తొక్కిస లాట జరిగిన వార్త తీవ్ర విచారకరం.. స్థా నిక పోలీసులు, ఇతర రెస్క్యూ బృందా లు సంఘటన స్థలానికి చే రుకుని సహాయ చర్యలు చేపట్టా యి. స్థానిక అధికార యంత్రాంగం తో నిరంతరం సంప్రదించి పరిస్థితిని దగ్గర నుంచి గమనిస్తున్నాను. గా యపడిన భక్తులు క్షేమం కోసం అ మ్మవారిని ప్రార్థిస్తున్నానని సీఎం పుష్కర్ సింగ్ ధామి ట్వీట్ చేశారు.

# ప్రభుత్వం నడపడానికి దమ్ముండాలి

(మొదటి పేజీ తరువాయి)

ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో కరోనా వంటి సంక్షోభం వచ్చినా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎప్పుడూ ఆగలేదని గుర్తుచేశారు. ఇప్పటి కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా కోసం క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోందని విమర్శించారు.ఒక్కో ఆధార్ కార్డు మీద ఒక్క యూరియా బస్తా మాత్రమే ఇస్తున్నారని, ఓ మహిళపై రెండు బస్తాలు ఎక్కువ తీసుకుందన్న కారణంతో నాన్‌బెయిలబుల్ కేసు పెట్టారన్నారు. నల్లబెల్లి గ్రామానికి చెందిన ఆ మహిళ తన, భర్త, కొడుకు ఆధార్ కార్డులు చూపించి మూడు బస్తాలు తీసుకుందన్నందుకు అరెస్టు కావడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఏడాదికి రూ.20,000 కోట్ల బడ్జెట్ బీసీల సంక్షేమానికి కేటాయిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. అలాగే 42 శాతం రిజర్వేషన్ల వాగ్దానం కూడా ఓ మోసమేనని విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేయడం చేతకావడం లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎవరితోనూ కలిసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. లంకె బిందెలు, గల్లా పెట్టెలు కాదు.. ప్రభుత్వాన్ని నడపడానికి దమ్ము ఉండాలని అన్నారు. చేతకాని వాళ్లు నడిపితే పరిపాలన ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు పాలన సాగించాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ధీమా వ్యక్తం చేశారు.

# బ్యాంకుల నిర్వచనం మారింది

(మొదటి పేజీ తరువాయి)

అందిపుచ్చుకుంటూ వివిధ రకాల సేవలను అందిస్తున్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆదివారం అగ్రసేన్ బ్యాంక్ అమీర్ పేట్ బ్రాంచ్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో సహకార బ్యాంకుల పాత్ర కీలకం అని, ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు ఆర్థిక సేవలను అందించడంలో ఇవి ముందున్నాయని తెలిపారు. ఆర్‌బీఐ వార్షిక నివేదిక 2024 ప్రకారం దేశవ్యాప్తంగా 8.5 కోట్ల మందికి పైగా ప్రజలు వీటి సేవలను వినియోగించుకుంటున్నారని, మొత్తం డిపాజిట్లు, రుణాలు రూ. 5.5 లక్షల కోట్ల మార్కును దాటాయి' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.క్రెడిట్, డిపాజిట్ నిష్పత్తి 66.7 శాతం : తెలంగాణలో 48 అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకులు 321 శాఖల ద్వారా అర్బన్, సెమీ - అర్బన్ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్నాయని, గత ఆర్థిక సంవత్సరంలో వీటి బిజినెస్ టర్నోవర్ రూ.17వేల కోట్లుగా ఉందని వివరించారు. క్రెడిట్, డిపాజిట్ నిష్పత్తి 66.7 శాతం. కూకట్ పల్లి, మలక్ పేట్, అమీర్ పేట్ తదితర ప్రాంతాల్లో క్రియాశీలకంగా ఉన్నాయని చెప్పారు. తెలంగాణ మోడల్ 'పాథ్' : సహకార బ్యాంకులు లాభాపేక్షతో కాకుండా, ఖాతాదారుల ప్రయోజనాల కోసం కమ్యూనిటీ ఆధారిత సేవలను అందిస్తున్నాయని చెప్పారు. కేర్(కమ్యూనిటీ ఫోకస్డ్, అఫర్డబుల్ అండ్ యాక్సెసిబుల్ క్రెడిట్, రిలేషన్‌షిప్ బేస్డ్ బ్యాంకింగ్, ఎంపవరింగ్ లోకల్ ఎంటర్‌ప్రెన్యూర్స్) మోడల్‌లో పని చేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార రంగ బ్యాంకుల అభివృద్ధికి పాథ్ (పాలసీ సపోర్ట్, యాక్సెస్ టూ డిజిటల్ టూల్స్, ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్, హైబ్రిడ్ ఫైనాన్స్ ఎకోసిస్టమ్స్) మోడల్‌ను అనుసరిస్తుందన్నారు. యువత, వెనుకబడిన వర్గాలకు స్వయం ఉపాధి రుణాలు, మహిళా స్వయం సహాయక బృందాలకు రుణ అనుసంధానాలు, గ్రీన్ లోన్స్ వంటి పథకాలను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, టిబారుమల్ జ్యూవెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రాంభరోసే గుప్తా, సోమాని ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ అశోక్ కుమార్ సోమాని, అగ్రసేన్ బ్యాంక్ ఛైర్మన్ ప్రమోద్ కుమార్ ఖేడియా, సీనియర్ వైస్ ఛైర్మన్ నవీన్ కుమార్ అగర్వాల్, వైస్ ఛైర్మన్ సురేష్ కుమార్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధి ప్రతి పౌరుని సామాజిక బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు కనీస చార్జీలతో వైద్య సేవ లందించడం అభినందనీయమ న్నారు. సికింద్రాబాద్, కంటోన్మెంట్, సిక్ విలేజ్ లో హర్యాణా నాగరిక్ సంఘ్ (హెచ్.ఎన్.ఎస్) ఆధ్వర్యం లో నూతనంగా ఏర్పాటు చేసిన 'హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్'ను గ వర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ చైర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ అధ్యక్షతన జరిగిన సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పార్లమెంట్ సభ్యు లు ఈటల రాజేందర్, హెచ్.ఎన్.ఎ స్ అధ్యక్షులు పదమ్ జైన్, సలహా దారులు రామ్ గోయల్, హెచ్. ఎన్ ఎస్ చికిత్సాలయ్ అధ్యక్షులు పు రుషోత్తం అగర్వాల్, సికింద్రాబాద్ కంటోన్ బోర్డ్ సభ్యురాలు బి.నర్మద మల్లిఖార్జున్ తదితరులు ప్రసంగించారు.సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్ర సంగిస్తూ సమాజం లేకుండా మ ను షుల మనుగడ అసాధ్యమని, స మాజం శక్తివంతంగా ఉంటేనే ప్ర జలు శక్తివంతంగా ఉంటారన్నారు. దేశ ప్రగతికి వైద్య సేవలు పునాది లాంటివని, కులం, మతం, ప్రాంతం, భాష అనే బేధాలు లేకుండా వైద్య సేవలు ప్రజలందరికీ అందాలన్నా రు. రాజ్యాంగం ప్రకారం ప్రజలందరి కీ హక్కులు, విధులు ఉంటాయని, కానీ సమాజంలోని కొంత మంది తాము నిర్వర్తించే విధులను విస్మ రి స్తూ హక్కులను మాత్రమే అడుగు తున్నారన్నారు.ప్రజలు సమాజంలో తమ విధులు, బాధ్యతలను నిర్వర్తించకుండా హ క్కులను అనుభవించలేరని గవర్న ర్ స్పష్టం చేశారు. సమాజంలో అ త్యవసరమైన వైద్య సేవలను అందించడంలో ప్రభుత్వ యంత్రాంగం తో పాటు హెచ్.ఎన్.ఎస్ చికిత్సాల య్ లాంటి స్వచ్ఛంధ సేవా సం స్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని, అందు కోసం రాజ్ భవన్ ద్వారాలు ఎల్ల ప్పుడూ తెరిచే ఉంటాయని గవ ర్నర్ చెప్పారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ చై ర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ మా ట్లాడుతూ చికిత్సాలయ్ హెచ్.ఎ న్.ఎస్ సోసైటీ సభ్యులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల వారికి కనీస చార్జీలతో వైద్య సేవలు, వైద్య పరీక్షలను అందించనున్నట్లు ప్రకటించారు. త్వరలోనే ఎం.ఆర్.ఐ తదితర ఆధునాతన వైద్య పరీక్ష లను కూడా ప్రజలకు అందుబా టులోకి తీసుకువస్తామని వెల్లడిం చారు. ప్రభుత్వం జారీచేసిన తెల్ల రేషన్ కార్డుదారులకు తమ చికిత్సా లయ్ ఉచితంగా వైద్య సేవలను అందించేందుకు చర్యలు చేపడతా మన్నారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సా లయ్ అధ్యక్షులు పురుషోత్తం అగర్వాల్ మా ట్లాడుతూ భవిష్యత్లో చికి త్సాల య్ లో మరిన్ని వైద్య సేవలు అం దించేందుకు ప్రణాళికలు రూ పొం దిస్తున్నామన్నారు. హెచ్.ఎన్. ఎస్ ఆసుపత్రిలో నిర్వహించే వైద్య పరీక్షలను కార్పొరేట్ ఆసుపత్రులు కూ డా గుర్తించి ధృవీకరించే విధంగా, వి విధ రకాల ఉద్యోగులకు ఉండే బీ మా కార్డుదారులకు కూడా అవసర మైన వైద్య సేవలు అందించేందుకు ఒప్పందాలను కుదుర్చుకోనున్నట్లు ఆయన చెప్పారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ ప్రధాన కార్యదర్శి దీ పక్ బింద్రాజ్ ఉపాధ్యక్షులు సుశీల్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి సం దీప్ మిట్టల్, కోశాధికారి నారాయ ణ్ చౌదరి, హర్యాణా సేవా సంఘం అధ్యక్షులు రాజేందర్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో పెట్టుబడులకు పెద్ద ఎత్తున అవకాశాలు!

(మొదటి పేజీ తరువాయి)

ఏపీలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు.గ్రీన్ ఎనర్జీ, పోర్టులు, హెల్త్, డిఫెన్స్, ఐటీ, సెమికండక్టర్లు, ఏవియేషన్ వంటి రంగాల్లో పెట్టుబడులకు ఏపీ సిద్ధంగా ఉందని, ఇప్పటికే విశాఖలో గూగుల్ డేటా సెంటర్, కాకినాడలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నట్టు సీఎం వెల్లడించారు.సింగపూర్ కంపెనీలకు పాలసీలు, సహకారం సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో అమరావతి రాజధాని ప్రాజెక్టులో సింగపూర్ భాగస్వామ్యం గుర్తు చేస్తూ, ఇప్పుడు అపోహలు తొలగించేందుకు తన పర్యటనను ఉపయోగించుకుంటున్నట్టు చెప్పారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జర్నలిస్ట్ రానా అయ్యూబ్..

(మొదటి పేజీ తరువాయి)

కాలమిస్టుగా పనిచేస్తున్న రాణా అయూబ్ తన మునుపటి పుస్తకం "గుజరాత్ ఫైల్స్: అనాటమీ ఆఫ్ ఎ కవర్-అప్"తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ఆమె ప్రస్తుతం రాస్తున్న కొత్త పుస్తకంలో దేశ రాష్ట్రాల పాలన, ప్రజల సమస్యలు, రాజకీయ నాయకుల దృక్పథాలను లోతుగా పరిశీలించాలనే ఉద్దేశ్యంతో ఈ భేటీ జరిపినట్లు తులుస్తోంది.

# ఖమ్మం, కొత్తగూడెం అభివృద్ధిపై ఉపముఖ్యమంత్రి భట్టి సమీక్ష..

(మొదటి పేజీ తరువాయి)

పవర్‌పాయింట్ ద్వారా జిల్లాల పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టిన చర్యలపై వివరాలను సమర్పించారు.సమీక్షలో ప్రధానంగా వరద ముంపు ప్రాంతాల్లో పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులు, సీజనల్ వ్యాధుల వ్యాప్తి, వైద్య సేవల లభ్యత, ఎరువుల సరఫరా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, వనమహొూత్సవాల నిర్వహణ, విద్యారంగ అభివృద్ధిపై చర్చ జరిగింది.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ%శ్రీ%, భారీ వర్షాలు, వరదల పరిస్థితిని ఎదుర్కొనేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా సౌర జల వికాసం పథకంలో భాగంగా గిరిజన రైతులకు సోలార్ పంపులు, డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకం కోసం వచ్చే మూడు సంవత్సరాల్లో రూ.12,600 కోట్లు వెచ్చించనున్నట్టు పేర్కొన్నారు.మహిళా సంఘాల ద్వారా చేపల ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసి చేపల పెంపకాన్ని ప్రోత్సహించనున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రతి జిల్లాలో 25 ఎకరాల స్థలంలో నిర్మించనున్నట్లు తెలిపారు. ఇవి ఇతర పాఠశాలలకు ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటివరకు రూ.200 కోట్ల విలువైన ఉచిత బస్సు ప్రయాణాలు మహిళలకు లభించాయని చెప్పారు. అలాగే రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి ప్రయోజనాలను ప్రజలకు అందించినట్లు వివరించారు.ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేశామని, వారంవారీగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు లక్ష కోట్ల రూపాయల బ్యాంకు రుణాల లింకేజ్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందించినట్టు ఆయన తెలిపారు.

# కెటిఆర్ సవాలు సిద్ధమా.. నేను సిద్ధం: బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

పార్టీని నడిపే పరిస్థితుల్లో లేరని, ఆ పార్టీ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని బండి సంజయ్ ఆరోపించారు. పార్టీని నడిపే పరిస్థితి లేకే బిజెపిలో విలీనం చేస్తామని అన్నారని ఆయన అన్నారు. కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ కెటిఆర్‌కు సిరిసిల్ల టికెట్ మొదట ఇవ్వకపోతే.. టికెట్ ఇప్పించాలని సిఎం రమేశ్‌ని కలిశారని.. సిఎం రమేశ్ కెటిఆర్‌కు టికెట్ ఇప్పించారని అన్నారు. అయన ఆర్థిక సహాయం కూడా చేశారని తెలిపారు. సిఎం రమేశ్ విషయంలో కెటిఆర్ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. విలీనం, వారసత్వ రాజకీయాలకు తాము వ్యతిరేకమని బండి స్పష్టం చేశారు.

# కాంగోలో చర్చి ప్రాంగణంలో దాడి..

(మొదటి పేజీ తరువాయి)

చెందిన వారిగా గుర్తించారు."తిరుగుబాటుదారులు జరిపిన కాల్పుల్లో చర్చి లోపల, బయట కలిపి 21 మంది మరణించారు. మూడు దహనమైన మృతదేహాలను గుర్తించాము. పలు ఇళ్లు కూడా దహనమయ్యాయి. మిగిత మృతదేహాల కోసం గాలింపు కొనసాగుతుంది" అని డియుడోన్నే దురాంతబో అనే కొమండ సివిల్ సొసైటీ కోఆర్డినేటర్ తెలిపారు. అయితే కాంగో ఆర్మీ మాత్రం మృతుల సంఖ్యను తక్కువగా వెల్లడించింది. చర్చి దగ్గర జరిగిన కాల్పుల్లో 10 మంది మృతి చెందారని లెఫ్టినెంట్ జూల్స్ న్గోంగో వెల్లడించారు.

# కలాం ఆలోచనలు యువతకు స్ఫూర్తిదాయకం..

## ● మిస్సైల్ మ్యాన్‌కు మోదీ నివాళి..!



**మిస్సైల్ మ్యాన్, జులై 27(తెలుగు వెలుగు):** భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలా వర్ధంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు నివాళు లర్పించారు. కలాం గొప్ప శాస్త్రవేత్త, మార్గదర్శి, నిజమైన దేశభక్తుడని ప్రధాని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు ఇప్పటికీ దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. బలమైన, అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించడానికి దోహదపడేలా వారిని ప్రోత్సహిస్తాయన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. ఆయనను స్ఫూర్తిదాయకమైన దార్శనికుడని, జాతి పట్ల ఆయన అంకితభావం ఆదర్శప్రాయమైందన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 2002 నుంచి 2007 వరకు భారతదేశ 11వ రాష్ట్రపతిగా పనిచేశారు. రాజకీయ పార్టీలు, సాధారణ ప్రజల నుంచి అపారమైన గౌరవం పొందిన దేశాధ్యక్షుల్లో ఆయన ఒకరు. ఆయన సాధారణ జీవితాన్ని గడిపారు. శాస్త్రవేత్తగా ఆయన భారతదేశ రక్షణ పరిశోధన, మిస్సైల్ కార్యక్రమాలను కొత్త శిఖరాలను తీసుకెళ్లారు. డాక్టర్ కలాం ఆలోచనలను యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కలాం ఆలోచనలు, జీవిత తత్వశాస్త్రం దేశంలోని యువత మెరుగైన పౌరులుగా మార్చేందుకు, జాతి నిర్మాణంలో పాల్గొనేందుకు నిరంతరం ప్రేరణగా నిలుస్తాయన్నారు. 2020 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది కలాం కల అని, ఆ దిశగా ముందుకు సాగడం మన కర్తవ్యమని కూడా మోదీ అన్నారు. డాక్టర్ కలాం వర్ధంతి సందర్భంగా యావత్ దేశం ఆయనకు నివాళులర్పిస్తున్నది. 2015 జులై 27న షిల్లాంగ్‌లో ఉపన్యాసం చేస్తూ ఆయన ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## అనంతారం గ్రామంలో బోనాల పండుగ





గుమ్మడిదల మండలం అనంతారం గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగను గ్రామస్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. డప్పుల శబ్దాలతో వాతావరణం మార్మోగింది. ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సిజిఆర్ ట్రస్ట్ వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి , యాదిరెడ్డి, గోపాల్, సత్య నారాయణ శ్రీనివాస్ రెడ్డి భాస్కర్, ఆంజనేయులు భాస్కర్ గౌడ్, లక్ష్మణ్, ఈశ్వరయ్య, సాయి గౌడ్,కొమ్ము శ్రీనివాస్, శ్రీకాంత్, మల్లేష్, బీరప్ప, మహిళలు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అల్లూరి పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తి: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు-వెలుగు తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**ఆంగ్లేయుల పై అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందని,స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పెదపూడి మండలం రామేశ్వరంలో కాకినాడ క్షత్రియ పరిషత్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన విప్లవ జ్యోతి, స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్డిఏ నేతలు, కాకినాడ క్షత్రియ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**తెలుగు - వెలుగు,తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం లక్ష్మీ నరసాపురం డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ గురుకులం బాలురు పాఠశాల, కళాశాలలో ఐదవతరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ వి. నాగేశ్వరరావు తెలిపారు. గతంలో ఎంట్రన్స్ పరీక్ష రాసిన,రాయని విద్యార్థులు ఈ నెల 28వ తేదీ వరకు నేరుగా పాఠశాలకు వచ్చిదరఖాస్తు చేసుకోవాలన్నారు. 6,7,8,9 తరగతులలో పరిమితంగా ఉన్న సీట్లు భర్తీకై అర్హులైన షెడ్యూల్ తెగలు (ఎస్ టి ) విద్యార్థులకు మాత్రమే ప్రతిభ ఆధారంగా సీట్లుకేటాయించనున్నట్లు నాగేశ్వరరావు చెప్పారు.

## ఏడుపాయలలో భక్తుల సందడి

**పాపన్నపేట, జూలై 27:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. వన దుర్గ భవాని దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మ వారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్య ం, కుంకుమార్చనలు, బోనాలు సమర్పించారు. ఆదివారం సెల వు రోజు కావడంతో భక్తుల రాక పెరిగే అవకాశం ఉండట ంతో వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ఆలయ సిబ్బ ంది తగిన ఏర్పాట్లు చేశారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వ ర్యంలో పోలీసుల బృందం తగిన బందోబస్తు చర్యలు చేపట్టింది.

## ముక్తిని పొందినంత సులభంగా భక్తిని పొందలేము : విభిషణ్ ప్రభుజీ








**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 27:** ముక్తిని పొందినంత సులభంగా భక్తిని పొందలేమని సంగారెడ్డి జిల్లా హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి విభిషణ్ ప్రభుజీ వ్యాఖ్యనించారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు 165 వ నగర సంకీర్తన అట్టహాసంగా జరిగింది. ఈ సందర్బంగా శ్రీరామ్ మందిరంలో ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో ఆయన పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు. సత్కార్యాలు, సత్సంగ సాన్నిహిత్యం ద్వారా ముక్తిని పొందే అవకాశాలు పుష్కలంగా ఉన్నప్పటికీ భక్తిని సముపార్జించి జీర్ణించుకోవడం అంత సులభం కాదని సెలవిచ్చారు. అమితమైన డబ్బు సంపాదించాలంటే అపరిమితమైన సమయం పట్టవచ్చు కానీ, భక్తిని పొందడానికి జీవిత కాలం కూడా సరిపోదని పేర్కొన్నారు. అయితే కృష్ణ భక్తి రసభావనలో లీనమై ఆచంచలమైన భక్తిని సాధించడం ఒక్క హరేకృష్ణ మహామంత్రానికే ఉన్నదని హితవు పలికారు. పదే పదే హరి నామాన్ని ఉచ్చరించడం, హరి నామ సంకీర్తన లో భాగస్వాములు కావడం, హరి గుణగణాలను కీర్తించడమే భక్తిని చేరుకోవడానికి సులువైన మార్గాలని ఆయన సూచించారు. భవబంధాలను కాపాడుకుంటూనే భక్తి మార్గంలో నడిచేందుకు హరేకృష్ణ మహామంత్రం అత్యంత ఉత్కృష్ట మైనదని మరోమారు ఉపదేశించారు. అంతకుముందు శ్రీరామ్ మందిరం నుండి ఆర్యనగర్ లోని ప్రధాన ప్రాంతాలలో హరి నామ సంకీర్తన చేస్తూ శోభాయాత్ర జరిపారు. వచ్చే నెల 1,2,3 తేదీలలో పట్టణంలోని వెంకటరమణ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో పోచమ్మ, బాలమ్మల విగ్రహ ప్రతిష్టాపన జరుగుతుందని, ఈ మూడు రోజులపాటు జరిగే పూజా, హెూమాది కార్యక్రమంలో భక్తులు పాలుపంచుకోవాలని ఈ మేరకు హరేకృష్ణ మూమెంట్ సభ్యులు ప్రకటించారు. ఇదే క్రమంలో వచ్చే ఆదివారం నాడు ఉదయం 6 గంటలకు పోచమ్మ, బాలమ్మ ఆలయంలోనే నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా మండలంలోని హుగ్గెల్లి గ్రామంలోనూ 130 వ పల్లె సంకీర్తన శోభాయమానంగా జరిగింది. ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంకీర్తన లో చిన్నారులు శ్రీ కృష్ణ, గోపిక వేష ధారణాలతో ఆహుతులను అలరించారు. హనుమాన్ మందిర్ నుండి ప్రారంభమైన శోభాయాత్ర ప్రధాన వీధులగుండా సాగింది.

## స్వయంసేవక్ తల్లోజి నరసింహ చారిని పరామర్శించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లికి చెందిన స్వయంసేవక్ తల్లోజీ నరసింహ చారి శనివారం రాత్రి తీవ్ర ఆస్వస్థతకు గురై చికిత్స నిమిత్తం కూకట్ పల్లి ఒమిని హాస్పిటల్ లో చేరారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆదివారం ఓమ్ని హాస్పిటల్ సందర్శించి నరసింహ చారిని పరామర్శిం చారు.అనంతరం వైద్యులను అడిగి చారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యాన్ని అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని ఆసుపత్రి వారికి రాజేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పేదూరు మల్లి శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గుప్తా, శేఖర్ రావు, ఫణీంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లిలో ఉచిత న్యాయ సహాయ శిబిరం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివి లా అసోసియేట్స్, లీగల్ క్రాఫ్ట్ ఆధ్వర్యంలోవివేక్నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో ఆదివారం కూకట్పల్లిలో ఉచిత న్యాయ సహాయ శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనేక మంది న్యాయ సలహాలు తీసుకున్నారు సుప్రీంకోర్టు న్యాయవాది హర్షిత, హైకోర్టు న్యాయవాది విజిత్ వర్మ, శ్రీనివాస్, కృష్ణమోహన్, శివ, భారతి, క్రాంతి తదితరులు పాల్గొని ఉచితంగా న్యాయ సలహా సహాయం చేసారు.ఈ సందర్భంగా విజిత్ వర్మ మాట్లాడుతూ ఈ ఒక్క న్యాయ శిబిరం ప్రతి నెల నిర్వహిస్తామని చెప్పారు. ఒకవేళ ఎవరికైనా తమ చట్టపరమైన కేసులకు న్యాయవాదులను నియమించుకోవడానికి సామర్థ్యం లేకపోతే, అలాంటి వారికి ఈ ఉచిత న్యాయ సహాయ శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయనీ తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విజిత్ వర్మని అభినందిస్తున్నానని వివేక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యపాక శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులువినోద్ గౌడ్, సుద ,భగవంత్ రెడ్డి, సతీష్ , శ్రీకాంత్, జూకంటి,తదితరులు పాల్గొన్నారు.



## జిన్నారం జీవనజ్యోతి జ్యోతిర్లింగం దేవాలయ గడప ప్రతిష్ట







జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం మరియు వినాయక భ్రమరాంబిక అమ్మవార్ల గర్భగుడిలా గడప దాత జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గారు. ఈరోజు వేద పండితులతో మంత్రోచ్చారణతో గర్భగుడిలో గడపను జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ రాజశ్రీ దంపతులు మరియు ఆలయ కమిటీ సభ్యుల చేతుల మీదుగా స్థాపన చేయడం జరిగింది...మాజీ ఎంపీపీ మాట్లాడుతూ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం రాబోయే రోజుల్లో అంగరంగ వైభవంగా మహ అద్భుతమైన దేవాలయంగా ప్రసిద్ధి చెందుతుందని మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ దేవాలయ నిర్మాణం జరగడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు గర్భాలయ గుడికి గడపలు చేపియ్యడం జరిగిందని తెలిపారు అలాగే రాబోయే రోజుల్లో జీవనజ్యోతి జ్యోతిర్లింగ ఆలయానికి హనుమంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. గడప ప్రతిష్ట మహెూత్సవం మా చేతుల మీదుగా జరగడం జన్మజన్మల అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. జిన్నారం మండల కేంద్రంలో మంచి పుణ్యక్షేత్రంగా వెలిసి ప్రజల కోరికలు నెరవేరుస్తూ ప్రజలందరిని సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో చల్లగా చూడాలని వేడుకున్నాడుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామంలో ఉన్న మహిళలు యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పూజలో పాల్గొనడం

## గోకవరం పిజిఆర్ఎస్లో పాల్గొనున్న కలెక్టర్,జాయింట్ కలెక్టర్



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**జిల్లా కలెక్టర్,జిల్లా మేజిస్ట్రేట్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు నేడు (సోమవారం) ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు గోకవరం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్న పిజిఆర్ఎస్ ( ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) కార్యక్రమంలో పాల్గొనున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు.పిజిఆర్ఎస్ సందర్భంగా అధికారులు గోకవరం మండలం పరిధిలోని స్థానిక ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకొని, వారి నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పౌరులు తమ పిజిఆర్ఎస్ ఫిర్యాదు స్థితిని తెలుసుకోవాలంటే 1100 నంబర్కు కాల్ చేయవచ్చు, అదేవిధంగా వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 95523 00009 ద్వారా కూడా సత్వర సేవలు పొందవచ్చు అని పేర్కొన్నారు. ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం జిల్లా, డివిజన్, మండల, మునిసిపల్ స్థాయిల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు అన్ని స్థాయి అధికారులు తమ తమ కేంద్రాల్లో అందుబాటులో ఉండాల్సిందిగా సూచించారు.ప్రజలు తమ సమస్యలను స్థానిక అధికారుల వద్దనే నమోదు చేయవచ్చు అన్నారు.జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్, రాజమహేంద్రవరం, అలాగే డివిజన్, మండల, మునిసిపల్/పురపాలక అధికారులు తమ సంబంధిత కేంద్రాల్లో తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టం చేశారు.

## బాలనగర్ బీజేపీ పార్టీ కార్యాలయమును ప్రారంభించిన ఎంపీ ఈటెల, వడ్డేపల్లి రాజేశ్వరరావు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లిలోని బాలనగర్ డివిజన్లో బిజెపి డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిజెపి కార్యాలయాన్ని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి కార్యకర్తలు శక్తి వంచనతో కృషి చేయాలని సూచించారు.ఈ నూతన పార్టీ కార్యాలయం ద్వారా పార్టీ కార్యకలాపాలు మరింత పటిష్టంగా నిర్వహించబడతాయని, ప్రజలకు మరింత దగ్గరగా సేవలందించేందుకు ఇది కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు,జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యాంజాల పద్మయ, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు,జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి,బాలానగర్ డివిజన్ బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లకు చట్టసభలలో 44% శాతం రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేయాలి


**● రఘువీరా రెడ్డికి విజ్ఞప్తి ● ఆగస్టు 3న జరిగే బహుజనుల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆహ్వానం**



**అనంతపురం జులై 27:–** రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఆర్ ఈ ఎఫ్) ఆధ్వర్యంలో ఆగస్టు మూడ(3)వ తేదీన బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం జయప్రదం చేసే కార్యక్రమంలో భాగంగా ఆర్ పి ఎస్ మరియు ఆర్ ఇ ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు ఆధ్వర్యంలో అనంతపురం పట్టణానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరా రెడ్డి ని మరియు హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ని ఆహ్వాన పత్రాన్ని అందించి కార్యక్రమానికి రావాలని విన్నవించడం జరిగింది.పార్టీ లలో బీసీ ల రిజర్వేషన్ల పైన జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో వాటా కోసం మీరు కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ ఈ ఎఫ్ జాతీయ కన్వీనర్ జీ నాగభూషణం ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ ఆర్ ఇ ఎఫ్ జిల్లా అధ్యక్షులు టి రాజా రమేష్ ఆర్ ఈ ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్లు ఆర్ మల్లికార్జున యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల పర్యటనను జయప్రదం చేద్దాం

**● కోడుమూరులో నాయకుల సమావేశం**



**కోడుమూరు జులై 27:–** బీజేపీ ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ ఈ నెల 29న కర్నూలు జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో, కోడుమూరు నియోజకవర్గంలోని కోడుమూరు పట్టణం అయ్యప్ప స్వామి ఆలయంలో బీజేపీ పార్టీ నాయకులు సమావేశమై పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కర్నూలు జిల్లా అధ్యక్షులుకోడుమూరు ఏ. రామకృష్ణ , కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ పరిగెల మురళీకృష్ణ మాట్లాడుతూ "రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసేందుకు కొత్త అధ్యక్షులు జిల్లాల పర్యటన చేపట్టడం శుభపరిణామం. జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పర్యటనను ఘనవంతం చేయాలి" అంటూ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నేతలు ప్రేమ్ కుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ పొల్లంకి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మురళీ నాయుడు, మండల అధ్యక్షులు మహేష్ నాయుడు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్చాల లక్ష్మణ్ నాయుడు, బోయ వీరేష్, వీరేష్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హరిహర వీరమల్లు చిత్రం విజయం సాధించిన సందర్భంగా కేక్ కట్ చేసిన బత్తుల వెంకటలక్ష్మి




**రాజనగరం జులై 27:–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం మన చరిత్రను, మన దేశ వీరుల గురించి నేటి విద్యార్థులకు తెలియజేయాలనే సంకల్పంతో ప్రభుత్వ స్కూలు మరియు కాలేజీలో చదివే విద్యార్థులకు రాజనగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో స్పెషల్ షో వేసి విద్యార్థులకు ఉచితంగా టిక్కెట్లు అందజేశారు...ఈ సందర్భంగా జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి సీతానగరం మండలంలో గీతా శ్రీనివాస్ నందు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు... అనంతరం చిన్నారులతో కలిసి హరిహర వీరమల్లు చిత్రాన్ని వీక్షించడం జరిగిందిఈ కార్యక్రమంలో సీతానగరం మండల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు భారీగా పాల్గొన్నారు

## సబ్సిడీ పై వచ్చిన డ్రోన్‌లను ప్రారంభించిన బత్తుల



**రాజనగరం జులై 27:–** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం రైతులకు డ్రోన్ సబ్సిడీపై ఇచ్చే కార్యక్రమం. ఈ నేపథ్యంలో సీతానగరం మండలం చిన్న కొండేపూడి గ్రామ ంలో ఓ రైతుకు సబ్సిడీపై వచ్చిన డ్రోన్ లను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఆదివారం తమ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ మీద డ్రోన్ లు ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడుతున్న ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంనకు రైతులందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ డ్రోన్లను సరైన క్రమంలో ఉపయోగించుకోవడం ద్వారా రైతులు అనేక ఉపయోగాలు పొందగలరని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డ్రోన్లు సబ్సిడీ పై పొందిన రైతులు చేకూరు కృష్ణంరాజు ముదునూరి మోహన్ కిరణ్ ముదునూరి జగ్గరాజు తోట వెంకటరాజు , పెన్మత్స నాగరాజు మరియు జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసం జీవితాంతం కృషి

**● రైతుల కోసం సూర్యపుత్ర ఆర్గానిక్ పంట మందు తయారీ ● డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్**




**తొండూరు జులై 27:–** భారతదేశంలో రైతు లేనిదే దేశం లేదని అందువల్ల రైతుల సంక్షేమం కోసం తాను నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలోని తొండూరు మండలం గంగనపల్లె వ్యవసాయ క్షేత్రంలో రీసెర్చ్ ఫౌండేషన్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రీసెర్చ్ ఫౌండేషన్ తరపున తయారుచేసిన సూర్యపుత్ర ఆర్గానిక్ పంట పురుగుమందు ను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రైతు సదస్సులో ఆయన మాట్లాడుతూ చదివిన చదువు ఉన్న ఊరికి కన్న దేశానికి ముఖ్యంగా రైతులకు ఉపయోగపడాలన్న ఉద్దేశంతో ఐదు సంవత్సరాల క్రితం డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని వివరించారు. ఈ నేపథ్యంలో చీని అరటి, ఇతర పండ్ల తోటల రైతులకు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల్లో ఎన్నో చోట్లకు వెళ్లి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా పండ్ల తోటల రైతులు సకాలంలో సరైన సూచనలు సలహాలు లేక చేతికి వచ్చిన పంటను ఎన్నోసార్లు కోల్పోవడం జరిగిందినీ తాను ఈ విషయాన్ని గమనించాను అన్నారు. అందువల్ల రైతుల కోసం తాను ఏమైనా చేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. అందులో భాగంగానే తాను మొట్టమొదటగా నాలుగు ఎకరాల వ్యవసాయ పొలం కొని అందులో చీని పంట ఇతర పంటలు సాగు చేసి వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పరిశోధనలు చేస్తూ రైతుల కోసం తగిన సలహాలు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే తాను రైతుల కోసం సూర్యపుత్ర బయో ఆర్గానిక్ మందును దేశీయ గోమూత్రంతో తయారు చేయాలని నిశ్చయించుకున్నట్లు తెలిపారు. ఈ విధంగా తాను ఈ సూర్యపుత్రను తయారు చేసినట్లు వెల్లడించారు.ఈ నేపథ్యంలోనే తమ వ్యవసాయ క్షేత్రంలో గోశాలను ప్రారంభించామని వెల్లడించారు. గోమూత్రంతో ఆర్గానిక్ విధానంలో సూర్యపుత్ర అనే పంట మందును తయారు చేయడం జరిగిందని, ఇది రైతుల సంక్షేమం కోసమే తయారు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. తమ ఫౌండేషన్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు దీనిని లాంఛనంగా ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తాను లక్షలాది మంది రైతులకు చీని, అరటి, పండ్ల పంటల సాగు విషయంలో ఎన్నో విలువైన సూచనలు, సలహాలు అందజేస్తూ రైతుల కష్టసుఖాల్లో భాగం పంచుకున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా తాను రైతుల కోసం ముఖ్యంగా పండ్ల తోటల పెంపకంలో మెలకువలు ఇతర సూచనలను సలహాలను ఇస్తూనే ఉంటానన్నారు. ఇప్పటికే తన యూట్యూబ్, ఇంస్టాగ్రామ్ ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా కూడా అలాగే ఫోన్ లో కూడా దక్షిణ భారత దేశంలోని నాలుగు రాష్ట్రాలకు చెందిన రైతులకు సూచనలను సలహాలను ఇస్తూనే ఉన్నానన్నారు. రైతుల కోసం నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగడమే తన ధ్యేయమని వివరించారు.

**.సూర్యపుత్ర పంట మందును ప్రారంభించిన డాక్టర్ ఆర్ ఎస్ ఎస్.** దేశీయ గోమూత్రం ఆధారంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో తయారుచేసిన సూర్యపుత్ర ఆర్గానిక్ మందును ఆదివారం లాంఛనంగా ప్రారంభించి రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ వ్యవసాయ క్షేత్రంలో గోశాలను కూడా లాంచనంగా ప్రారంభించారు. బ్లూ క్రాఫ్ట్ ఎండి రాంబాబు, ధరణి బయో ఆర్గానిక్ సీఈవో సతీష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సానా కొండారెడ్డి, చక్రపాణి హాస్పిటల్ ఎండి డాక్టర్ చక్రపాణి, పలువురు శాస్త్రవేత్తలు వివిధ ప్రాంతాల నుంచి రైతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేంపల్లికి చెందిన కవి అకాడమీకి చెందిన చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

# సతీష్ రెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలపై బిటెక్ రవి మండిపాటు



**కడప జులై 27:–** నారా లోకేష్ ఏనుగు లాంటి వారు అలాంటి నేత ను చూసి కుక్కలు మొరుగుతున్నట్లు మీరే మాట్లాడుతున్నారు అని అన్నారు సతీష్ రెడ్డి వెంట వెళ్లింది 5% క్యాడర్ మాత్రమే. 95% క్యాడర్ మాతోనే ఉంది అని అన్నారు లోకల్ బాడీ ఎన్నికలలో పోటికి బయపడే పారిపోయిన వ్యక్తి సతీష్ ఫ్యాక్షన్ నేపద్యం ఉన్న కుటుంబం నాది అని అన్నారు వైయస్ రాజారెడ్డి హత్య కేసులో నీ పేరు చంద్రబాబు పుణ్యాన తొలగించిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు పదవి కోసం మీరు చేస్తే ఒకలా ఇతరులైతే ఒకటా సతీష్ అని ప్రశ్నించారు లోకేష్ బాబు కి సతీష్ రెడ్డి ని టార్గెట్ చేయాల్సిన అవసరం ఏం ఉంది అని అన్నారు గత 25సంవత్సరాలు ఇన్చార్జి గా పనిచేసిన వ్యక్తి పోయిన జగన్ మెజారిటీ ని తగ్గించామా లేదా అని అన్నారు నీ సొంత మండలం లోనే కాదు నీ సొంత బూతు లోనే నాకు మెజారిటీ వచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు లోకేష్ కు నిద్రలేని రాత్రులు అంటున్న సతీష్ రెడ్డి కే నిద్రలేని రాత్రులు ఉన్నాయి నీపై భౌతిక దాడులు చేసే పరిస్థితి లేదు అని అన్నారు నీకు ప్రాణహాని ఉండేది వైయస్ కుటుంబం నుంచే అని అన్నారు నువ్వు రాజమౌళి డైలాగులు సినిమాలో బాగుంటాయ్ ఇది జీవితంలో బాగుండావా అని అన్నారు అదేవిధంగా వెల్పుల సంఘటన అప్పుడు ఆ మీసం ఆ చిరునవ్వు ఎమైనాయి అని ప్రశ్నించారు రెండు ప్రశ్నలకు సూటిగా సమాధానం చెబితే మీ గురించి మాట్లాడటం మానేస్తా అని అన్నారు ఏడు ఎన్నికలలో కాంగ్రెస్ , వైసిపి ప్రజాస్వామ్య బద్ధం గా ఎన్నికలు జరిగాయి అంటున్నావ్ నిజమేనా అని ప్రశ్నించారు అలాగేవెల్పుల సంఘటన లో గన్ మెన్ కాల్పులు జరిపాడా మీరే కాల్పులు జరిపాడా అని అన్నారు మీరు సారాయి వ్యాపారం కోసం మీరు దౌర్జన్యం చేయలేదా అని అన్నారు ఇలా అనేక ప్రశ్నలతో పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పేర్కొన్నారు

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి నిమ్మల



**రైల్వే కోడూరు జులై 27:–** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామపంచాయతీలో ఆదివారం నాడు రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ మరియు కుడ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి అధ్యక్షతన మంగంపేట టిడిపి సీనియర్ నాయకులు అనుములగుండం చంద్రమోహన్ మరియు రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు గునిపాటి చెనరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు క్రేన్ సహాయంతో ఏర్పాటుచేసిన గజమాల వేసి బాణసంచాలు పేలుస్తూ, మంగళహారతులతో, పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. రాజంపేట పార్లమెంటు నిర్వాహక అధ్యక్షులు చెమర్తి జగన్ మోహన రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి నిమ్మల రామానాయుడు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసినటువంటి సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన మహిళలు చంద్రబాబు పరిపాలన సుపరిపాలన అంటూ తమ ఇంటిలో ఉన్నటువంటి ప్రతి ఒక బిడ్డకు తల్లికి వందనం అందిందంటూ ఆనందం వ్యక్తం చేశారు. దీనికి మంత్రి నిమ్మల రామానాయుడు హర్షం వ్యక్తం చేస్తూ ముందు ముందు మరింత సుపరిపాలన మీ ముందుకు వస్తుందని భరోసా ఇచ్చారు. అనంతరం అక్కడ నిర్వహించిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఏడాది కాలంలోనే ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని ఆర్థిక పరిస్థితి అనుకూలించకపోయినా చంద్రబాబు నాయుడు తన పరిపాలన దృష్టితో పవన్ కళ్యాణ్ అండతో నరేంద్ర మోడీ ఆశీస్సులతో ఏడాది కాలంలోనే సుపరిపాలన అందించారని పేర్కొన్నారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో సంవత్సరానికి ఒక్కసారి 250 రూపాయలు మాత్రమే వృద్ధాప్య పెన్షన్ పెంచితే చంద్రబాబు నాయుడు మొదటి సంవత్సరంలోనే వెయ్యి రూపాయలు పెంచి 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు బెడ్లో ఉన్నటువంటి రోగులకు 10 నుండి 15వేల రూపాయలు అందించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని ఆయన అన్నారు. 2027 డిసెంబర్ నాటికల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. రాయలసీమకు మూలకాణరమైన హంద్రీనీవా ప్రాజెక్టు గురించి ఐదు సంవత్సరాలు ఒక్క బస్తా సిమెంట్ పని కూడా జగన్మోహన్ రెడ్డి చేయలేదని కేవలం మొదటి సంవత్సరంలోనే హంద్రీనీవా ప్రాజెక్టును పనులను ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవడానికి ముఖ్య కారణం ఇసుక మాఫియా తన సామాగ్రి వాహనాలు క్రేన్లు ప్రొక్లైన్లు కొట్టుకుపోతాయని భయంతో అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయకుండా అన్నమయ్య డ్యాం తెగిపోయి ఏడు ఊర్లు కొట్టుకుపోవడానికి 47 మంది చనిపోవడానికి కారణమయ్యాడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఇది ప్రకృతి తప్పిదం కాదు మానవతప్పిదం అని కేవలం జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పిదమే అని ఆయన తీవ్రంగా విమర్శించారు. తన ఐదేళ్ల పరిపాలనలో కేవలం తాడేపల్లికె పరితమయ్యాడు తప్ప ప్రజల సమస్యల కొరకు ఏనాడు ప్రయత్నించలేదని ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు. తన సొంత కార్యకర్త తన కారు కింద పడి కాళ్లు విరిగిపోయిన కూడా పట్టించుకోకుండా వెళ్లిపోయిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఎవరో ముక్కు మొఖం తెలియని వ్యక్తి కి ప్రమాదం జరిగితే మనం తక్షణమే స్పందించి ఆసుపత్రికి తరలించడం కానీ లేదా ఏదైనా వైద్యం చేయడం గాని చేపడతామని కానీ ఆయన ఏ మాత్రం పట్టించుకోకుండా ముందుకు వెళ్లడం జరిగిందని ఇది ఎంతవరకు మానవత్వం కలిగి ఉన్నదని ఆయన వివరంగా విమర్శించారు అంతేకాకుండా వేరొకచోట మామిడికాయలను తన వాహనంతో తొక్కించుకుంటూ వెళ్ళాడని పేర్కొన్నారు. ఆయనకు మామిడికాయలు అయినా మనుషుల తలలైన ఒకటే అని ఎద్దేవా చేశారు. అనంతరం రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మరియు కుడ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి మాట్లాడుతూ కోడూరు 20 ఏళ్ల వెనకబాటును తీర్చే ఒక్క అడుగు సోమశిల బ్యాక్ వాటర్ ప్రాజెక్టు కోసం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి విజ్ఞప్తిచేస్తూ రైల్వే కోడూరు అభివృద్ధి పథంలోకి రావాలన్న దృఢ సంకల్పంతో,రైతన్నల కష్టాలను తీరుస్తూ పంట భూములకు సోమశిల బ్యాక్ వాటర్స్ అందేలా చర్యలు తీసుకోవడానికి వాటికి అవసరం అయ్యే ఏర్పాటు చేసుకోవడానికి 10 కోట్ల రూపాయలను మంజూరు చేయవలసినదిగా మంత్రిని ఆయన కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనిత దీప్తి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంగరాజు రవికుమార్ రాజు, ఈపిఆర్ కంద్రిక సర్పంచ్ పుష్పలత, టిడిపి నాయకురాలు ముంతాజ్ బేగం, శ్రీవాణి, టిడిపి నాయకులు గుణపాఠి కిరణ్, అడపాల బాలాజీ, శ్రీధర్ మరియు టిడిపి కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జెండా పేద ప్రజలకు అజెండా...

**● నిరంతరం పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం...**

**● టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** నిరంతరం పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం గా పని చేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ కంఠంలో భాగం అయినటువంటి సేవాదళ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్పల్లి నియోజకవర్గం లో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఇది ఆనాదిగా కాంగ్రెస్ పార్టీ నాటి నుంచి నేటి వరకు సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతినెల చివరి ఆదివారం ఈ కార్యక్రమం చేసుకోవడం ఆనవాయితీ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏకంగా ఉండి చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి అన్ని విషయాలను ప్రజలకు చేరవేయాలని ప్రజలను సంఘటితం చేయాలని ప్రజలు అంతా ఏకవంతంగా ముందుకు సాగాలి అన్నారు. భారతదేశం అంతా కూడా ఏకధాటిగా కలిసిమెలిసి ఉండాల నీ కులమత వర్గాలకు అతీతంగా అన్ని వర్గాలు అన్ని మాతాలు అన్ని ప్రాంతాలు మమేకమై దేశమంతా ఏకమై ముందుకు సాగాలని నాటి కాంగ్రెస్ ప్రజలు ఇచ్చిన దాన్ని దృష్టి పెట్టుకొని ఈనాటి వరకు సేవాదళ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింద నీ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ జెండా పేద ప్రజలకు అజెండా పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ప్రతి అభిమాని ప్రతి నాయకుడు పేద ప్రజలకు అండగా ఉండాలని మన దేశంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవ దళ్ టిపిసి జనరల్ సెక్రెటరీ డిస్టిక్ ఇంచార్జ్ ఎండి వాజిద్ పాషా, సేవాలాల్ స్టేట్ సెక్రటరీ జే.మధు, సేవాదళ్ స్టేట్ సెక్రటరీ బొట్టు .శ్రీను, సేవాదళ్ నాయకులు అంజిద్ అలీ, ఎండి యూసఫ్ పాషా, గౌస్ భాయ్, సదత్ అక్రమ్ భాయ్, జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అద్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీరియల్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, ఏ ఎం సి వైస్ చైర్మన్ ప్రకాష్, బీసీ సెల్ చైర్మన్ తూము సంతోష్, ఏఎంసి కూకట్పల్లి మార్కెట్ డైరెక్టర్ అయాజ్, ఏఎంసీ బోయిన్పల్లి మార్కెట్ డైరెక్టర్ అస్లాం, కూకట్పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి సలీం, శివ చౌదరి, నయీం, సాయిరాం, రమణ, శ్రావణ్, వాసు, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఏం సంధ్య , సాయి తులసి పాల్గొన్నారు

# ముదిరాజ్ కులస్తులు రాజకీయంగా రాణించాలి

**● ఆకాంక్షించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్ ● జడ్చర్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దొరేపల్లి లక్ష్మీ రవీందర్ కు రాష్ట్ర బాధ్యతలు ● తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా దోరేపల్లి లక్ష్మీ రవీందర్ నియామకం ● ముదిరాజులను బిసి-డి నుండి "ఏ'లోకి మార్చాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లక్ష్మీ రవీందర్ వినతి**





**జడ్చర్ల :** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులు రాజకీయ రంగంలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ అభిప్రాయపడ్డారు. శనివారం ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం నూతన మహిళ అధ్యక్షురాలుగా దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా, జడ్చర్ల మాజి మునిసిపల్ చైర్మెన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ముదిరాజ్ ని సంఘ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముదిరాజ్ నాయకులు, రాష్ట్ర ముదిరాజ్ మహిళ నాయకురాళ్ల సమక్షంలో ఈ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వెల్లడించారు. రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్ దోరేపల్లి లక్ష్మీ ముదిరాజ్ ని రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా అంగీకరిస్తూ నియామకం పత్రాన్ని అందజేశారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ముదిరాజ్ సంఘ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షుల సూచనల మేరకు పని చేస్తూ ముదిరాజ్లను అన్నీ విధాలుగా చైతన్య పరుస్తూ రాజకీయంగా ఎదగడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ముదిరాజ్లను బి.సి.'డి' గ్రూపు నుండి బి.సి. 'ఎ' కు మార్చి ముదిరాజుల ఎదుగుదలకు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆమె కోరారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ పదవి రావడానికి ముఖ్య కారకులైన మహబూబ్ నగర్ జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పడాల రజనీకాంత్ ముదిరాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ముదిరాజ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నూతన అధ్యక్షురాలుకు శుభకాంక్షలు తెలియజేశారు. ముదిరాజ్ కులస్తులను అన్నీ విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం అణచివేతకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర సంయుర్త కార్యదర్శి సంజనోళ్ల నర్సిములు ముదిరాజ్, తెలంగాణ మత్స్యకారుల సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు గోనేల శ్రీనివాస్, తెలంగాణ ముదిరాజ్ సంఘం వికారాబాద్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వరూప ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి ముదిరాజ్, సునీల్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, రవి ముదిరాజ్, జడ్చర్లకు చెందిన శ్రీశైలం ముదిరాజ్, భరత్ ముదిరాజ్ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా సిపిఐ జిల్లా 3వ మహాసభలు

**● ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేయాలి ● ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకునేందుకు పోరాటాలు చేద్దాం ● సిపిఐ జాతీయ నాయకులు భాగం హేమంతరావు**






**తెలుగువెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** నియోజకవర్గ కేంద్రం అశ్వారావుపేటలో సిపిఐ కొత్తగూడెం జిల్లా 3వ మహా సభలు రెండో రోజు ఆదివారం ఉత్తేజపూరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ నాయకులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య చీలికలు తెచ్చి హిందుత్వ ఎజెండాను దేశప్రజలపై బలంగా రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య లౌకిక వ్యవస్థను కాపాడుకునేందుకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే శక్తులను లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో బిజేపి పనిచేస్తోందని, మేధావులు, కవులు, కళాకారులపై కూడా కత్తికడుతున్నారు. ఈ క్రమంలో కమ్యూనిస్టులపై పగపట్టి అనిచి వేయాలనే కుట్రలు చేస్తున్నారని చెప్పారు. బిజేపి వల్ల కమ్యూనిస్టులకు కూడా ప్రమాదం పొంచి ఉందని, అయినప్పటికీ దేనికీ భయపడకుండా అమరుల స్పూర్తితో ముందుకు సాగాలని అన్నారు. జిల్లాలో సీతారామ ప్రాజెక్టు ద్వారా ప్రతీ ఎకరాకు నీరందించాలన్నారు. సమాజ మార్పు యువత వల్లే సాధ్యమని, నేటి యువత రేపటి రాజకీయ భవిష్యత్తుకు ఎంత్కెనా అవసరం అని అన్నారు. అనంతరం జిల్లా నూతన కౌన్సిల్ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా జిల్లా కార్యదర్శిగా మరలా కామ్రేడ్ ఎస్కె షాబీర్ భాషాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ మండల కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యులు చర్చల్లో పాల్గొనగా తీర్మాణాలు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బలోజు అయోధ్య, ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరావు, మున్నా లక్ష్మీ కుమారి, సయ్యద్ సలీం, ఎండి మునీర్, దారయ్య, కే సారయ్య, గన్నెని రామకృష్ణ, నూకవరపు విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ గ్రామ కుల సంఘ కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులు బ్రహ్మశ్రీ గొల్లపెల్లి రాజు చారి**

**కార్యదర్శి బ్రహ్మశ్రీ శంఖపెల్లి అనిల్ కుమార్ చారి**



**పర్వతగిరిజూలై 27:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్లు గ్రామంలో విశ్వబ్రాహ్మణ గ్రామ కుల సంఘ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా అధ్యక్షులు గా బ్రహ్మశ్రీ గొల్లపెల్లి రాజు చారి, ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ శంఖపల్లి రాజు చారి,ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ శంఖపెల్లి అనిల్ కుమార్ చారి, కోశాధికారి బ్రహ్మశ్రీ కాగితాల సురేష్ చారి,ఆర్గనైజర్ బ్రహ్మశ్రీ బొల్లెపెల్లి రాజశేఖర్ చారి, గౌరవ సలహా దారులుగా బ్రహ్మశ్రీ శంఖపెల్లి వెంకటనారాయణ చారి, కార్యవర్గ సభ్యులుగా, అదేవిధంగా కమిటీ సభ్యులుగా బ్రహ్మశ్రీ అరిగెల బ్రహ్మయ్య చారి, అరిగెల రామకృష్ణ చారి, కాగితాల రమేష్ చారి, కాగితాల హరీష్ చారి, కాగితాల సుమన్ చారి లను ఎన్నుకోవడం జరిగింది.

# తీజ్ పండుగ వేడుకల్లో ఎంపీ బలరాం నాయక్...

**- ఐక్యమత్యం ప్రేమను పంచాలి..**



**కేసముద్రం జూలై 27:** మహబుబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కట్టు కాలువ తండాలో ఆదివారం సాయంత్రం తీజ్ పండుగ వేడుకలు జరిగాయి, ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్ పాల్గొని మహిళలకు పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఐక్యతం ప్రేమ కలిగి ప్రతి ఒక్కరం జీవించాలని ఒకరికొకరు సహాయ సహకారం అందించుకోవడం ముందు తరలకు మంచి మార్గం పడుతుందని అన్నారు ఇట్టి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు అధ్యక్షతన జరుగ దసురు నాయక్, రావుల మురళి, బండారు దయాకర్, అంబాటి మహేందర్ రెడ్డి, వసంతరావు అయుబ్ ఖాన్ బద్యనాయక్,రాము,వెంకన్న రఫీ, రాజేష్, తండా ప్రజలు పాల్గొన్నారు.

# మంజీర నదిలో యువకుడి గల్లంతు




**పావన్నపేట, జులై 27:** చేవల వేట కోసం స్నేహితులతో కలసి వెళ్ళిన యువకుడు మంజీర నదిలో గల్లంతైన సంఘటన మండల పరిధి లోని ముద్దాపూర్ బ్రిడ్జి వద్ద ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. పావన్నపేట ఏఎస్ఐ తుక్కయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని బాచారం గ్రామానికి చెందిన శాయిబాజ్ (25) మెదక్లోని ఆర్టీఏ బ్రోకర్ గా పనిచేస్తున్నాడు. ఆదివారం ఆరుగురు స్నేహితులతో కలసి ముద్దాపూర్ బ్రిడ్జి వద్దకు వెళ్ళాడు. అక్కడ చేపలు పట్టే క్రమంలో మంజీర ప్రవాహం ఎక్కువగా ఉండటంతో నీటిలో కొట్టుకు పోయాడు.కాగా సాయంత్రం వరకు అతని అచూకి దొరక లేదు. శాయిబాజ్ కి పెళ్ళి కాగా, పిల్లలు లేరు. మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వివరించారు.

# అంటువ్యాధులతో అప్రమత్తం

- కురుస్తున్న వర్షాలతో మలేరియా, డెంగ్యూ , టైఫాయిడ్ సోకే ప్రమాదం
- ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి
- అంటువ్యాధుల నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో. ముందుకు వచ్చి పని చేయాలి
- దోమలు, ఈగల వ్యాప్తిని అరికట్టాలి
- పరిసర ప్రాంతాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి.
- రోడ్లపై ఏర్పాటు చేసిన పానీ పూరి, టిఫిన్ సెంటర్ల , తో ప్రమాదకరమైన అంటూ వ్యాధులు
- మురుగు నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- రోడ్డు పక్కల ఉండే తినుబండారాలతో అంటువ్యాధుల వ్యాప్తి
- కాచిన నీటిని చల్లార్చి వడపోసుకొని తాగాలి
- అంటువ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

















**హైదరాబాద్ (తెలంగాణ తెలుగు వెలుగు) :** వర్షాకాలం వచ్చిందంటేనే అంటువ్యాధుల ప్రభావం అధికమవుతుంది. నాలుగు రోజులుగా రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు మరింత త్వరగా వ్యాపించే ప్రమాదం ఉంది. క్రమేపి సీజనల్ వ్యాధుల లక్షణాలతో భాధపడే వారి సంఖ్య పెరుగుచున్నాయని వైద్యాధికారులు తెలుపుచున్నారు. ఈ నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణ కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకొని సంబందిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో వైద్య ఆరోగ్య శాఖ అమలు చేస్తున్న కార్యాచరణపై ప్రజలకు అవగాహణ కల్పించి అప్రమత్తం చేయాల్సి ఉంది. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాధం అధికంగా ఉంటుంది. నిల్వ ఉండే నీరు, కలుషిత నీరు, నిలువ ఉన్న ఆహారం, అపరిశుభ్రత, దోమలు, ఈగలు, కీటకాలు, పందులు, తదితర జంతువుల ద్వార టైఫాయిడ్, కలరా, చికెన్గున్యా, మలేరియా, డెంగ్యూ, మెదడువాపు, విషజ్వరాలు, పైలేరియా, వాంతులు, వీరోచనాలు, తదితర అంటువ్యాధులు వ్యాపిస్తాయి. అలాగే పూట్పాత్లపై విక్రయించే చిరు తిండ్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, పానీపూరి వంటి తినడం వల్ల, అంటువ్యాధులు ప్రబలే ప్రమాధం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక బహిరంగ మల, మూత్ర విసర్జనతో అంటువ్యాధులు ప్రబలుతాయని, అంటువ్యాధులు ప్రబలేందుకు అవకాశం ఉన్న పదార్థాలు, ద్రవాలపై వాలిన క్రీమ్ కీటకాలతో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అలాగే ప్రధానంగా వ్యక్తిగత, పరిసరాల అపరిశుభ్రత అంటువ్యాధుల వ్యాప్తికి దోహధ పడతాయి. సమన్వయంతో పనిచేయాలి స్వచ్ఛంద సంస్థలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు, జిహెచ్ఎంసి అధికారులు, అంటువ్యాధుల నివారణకు వైద్యారోగ్యశాఖతో పాటు స్త్రీ, శిశు సంక్షేమశాఖ, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక సంస్థలు సమన్వయంగా పని చేస్తున్న ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు. అంటువ్యాధులు అరికట్టేందుకు పటిష్టమైన ప్రణాళికను రూపొందించుకొని సంబంధిత శాఖల సమన్వయంతో సమీక్ష సమావేశాలు నిర్వహించి అంటువ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. **పొంచిఉన్న సీజనల్ వ్యాధుల ముప్పు** వాతావరణంలో వస్తున్న మార్పులతో జనాలు విష జ్వరాలకు గురవుచున్నారు. ఉష్ణోగ్రతల్లోవస్తున్న మార్పులు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీనికి తోడు లోపించిన పారిశుధ్యం ప్రధాన కారణంగా మారింది రోడ్లపైనే మురికి నీరు నిల్వడంతో దోమలు, ఈగలు వృద్ధి చెందడంతో అంటురోగాలు విజృంభించే ప్రమాధం ఉంది. అయితే వైద్యశాఖ ముందు జాగ్రత్తలతో జ్వరాలను నియంత్రించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. **సీజనల్ వ్యాధులు** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో డ్రైనేజీలలో పేరుకు పోయిన పూడికతో రోడ్లపైనే మురికినీరు నిలుస్తుంది. దీంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు వైరల్ వ్యాధుల భారిన పడే ప్రమాదం ఉంది. తలనొప్పి, గొంతునొప్పి, మలేరియా, టైఫాయిడ్, చికెన్గున్యా, విషజ్వరాలు, డెంగ్యూ, బోధకాలు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయి. జిహెచ్ఎంసి అధికారులు వెంటనే కాలనీలలో రోడ్లను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కాలనీ సంక్షేమ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. బ్లీచింగ్ పౌడర్ చెత్తాచెదారాలను నిలువ లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని పారిశుద్ధ్య అధికారులను కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా బోనాల పండుగ సంబరాలు







- దేవాలయాలకు పోటెత్తిన భక్తులు
- అమ్మవారికి ఒడిబియ్యం, బోనాలు సమర్పించిన మహిళలు
- ఆకట్టుకున్న శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు

శేరిలింగపల్లి హాఫీజ్ పేట్ విజయ భారతి న్యూస్ బీ హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మధినగుడా గ్రామంలో బోనాల పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాధ మాసం, శ్రావణమాసాలను పురస్కరించుకొని మదినగుడా గ్రామాల్లో ఆదివారం రోజు శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. డప్పు చూపుళ్ళ నడుమ శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు ప్రజల అందరిని అలరించాయి. భక్తులు అమ్మవారి మొక్కులను చెల్లించుకుని వడిబియ్యలు పోసి నైవేద్యాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఆదివారం రోజు ఉదయం నుంచే శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ దేవాలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. శివసత్తి భారతి మాట్లాడుతూ. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదినగుడా గ్రామ ప్రజలు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **బోనం అంటే ఏమిటి బోనం 'ప్రాముఖ్యత'** బోనాలు మహంకాళి దేవిని పూజించే హిందూ పండుగ. ఇది జంట నగరాలు హైదరాబాద్, సికింద్రాబాద్ తెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో జరుపుకునే వార్షిక పండుగ. సాధారణంగా జూలై/ఆగస్టులో వచ్చే ఆషాడ, శ్రావణ మాసంలో బోనాలు జరుపుకుంటారు. పండుగ మొదటి రోజు నుండి చివరి రోజున ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వ్రతాలు నెరవేర్చిన తర్వాత అమ్మవారికి కృతజ్ఞతలు తెలిపే పండుగగా ఈ పండుగను పరిగణిస్తారు. బోనం అంటే తెలుగులో భోజనం, ఇది మాతృమూర్తికి నైవేద్యం. ఇంట్లో ఉండే స్త్రీలు కొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో పాలు, బెల్లం కలిపి వండిన అన్నం, వేప ఆకులు, పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. మహిళలు తమ తలపై ఈ కుండలను మోస్తూ, ఆలయాల వద్ద అమ్మవారికి కంకణాలు, చీరలతో సహా బోనం సమర్పిస్తారు. బోనాలలో మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, డొక్కాలమ్మ, పెదమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ, మారెమ్మ, నూకలమ్మ మొదలైన వివిధ రూపాల్లో కాళిని పూజిస్తారు. **బోనాల పండుగ – మూలం** పండుగ చరిత్ర 1813లో హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతంలో వేలాది మంది ప్రాణాలను బలిగొన్న ప్లేగు వ్యాధి జంట నగరాల్లో విజృంభించినప్పుడు ప్రారంభమైంది. హైదరాబాద్ నుండి మిలటరీ బెటాలియన్‌ను ఉజ్జయినికి మోహరించారు. హైదరాబాద్‌లో ప్లేగు మహమ్మారి గురించి ఆందోళన చెందారు. మిలిటరీ బెటాలియన్ మధ్యప్రదేశ్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో మాతృ దేవతకు ప్రార్ధనలు చేసింది, ప్రజలు అంటువ్యాధి నుండి బయటపడితే వారు విగ్రహాన్ని ప్రతిష్టించబోతున్నారు. సికింద్రాబాద్‌లో మహంకాళి మిలటరీ బెటాలియన్ తిరిగి ఇక్కడికి వచ్చి మహంకాళి తల్లికి బోనాలు సమర్పించి విగ్రహాన్ని ప్రతిష్టించగా మహంకాళి వ్యాధి వ్యాప్తిని అరికట్టినట్టు భక్తుల నమ్మకం. నగరంలోని వివిధ ప్రాంతాలలో ఆచార బోనాలు జరుపుకుంటారు. ఆషాఢమాసం మొదటి ఆదివారం సందర్భంగా, గోల్కొండ కోటలో ఉత్సవాలు ప్రారంభమవుతాయి, తరువాత రెండవ ఆదివారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి ఆలయం, హైదరాబాద్ బల్కంపేట్‌లోని బల్కంపేట్ ఎల్లమ్మ ఆలయం, మూడవ ఆదివారం చిల్కలగూడ సమీపంలోని పోచమ్మ , కట్ట మైసమ్మ ఆలయం లాల్ దర్వాజలోని మాతేశ్వరి ఆలయంలో వేడుకలు ప్రారంభమవుతాయి. హైదరాబాద్ పాతబస్తీలో. హరిబౌలిలోని అక్కన్న మాదన్న ఆలయం షా అలీ బండలోని ముత్యాలమ్మ ఆలయం వంటి ఇతర ఆలయాలు బోనాలు జరుపుకునే ప్రసిద్ధ వేదికలు. మహంకాళిని దర్శించుకునేందుకు లక్షలాది మంది భక్తులు ఆలయాలకు తరలివస్తారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ చీరతో పాటు ఆభరణాలు, ఇతర ఉపకరణాలు ధరిస్తారు. టీనేజ్ అమ్మాయిలు లంగా వోణీలు (హాఫ్–చీరలను) ఆభరణాలతో పాటు సాంప్రదాయక వస్త్రధారణను ప్రతిబింబిస్తారు. కొంతమంది స్త్రీలు దేవత గౌరవార్థం డ్రమ్స్‌తో చేసిన లయబద్ధమైన దరువులకు బ్యాలెన్సింగ్ కుండలతో నృత్యం చేసే జాడను ఎదుర్కొంటారు. పండుగ గోల్కొండలో ప్రారంభమవుతుంది, బోనాలు మోసే స్త్రీలు మాతృ దేవత యొక్క ఆత్మను కలిగి ఉంటారని నమ్ముతారు. వారు ఆలయానికి చేరుకున్నప్పుడు, ప్రజలు ఆత్మను శాంతింపజేయడానికి వారి పాదాలపై నీరు చల్లుతారు. ఇది ఉగ్రమైనదని నమ్ముతారు. భక్తులు తొట్టెలు సమర్పిస్తారు. ఇవి చిన్న, రంగురంగుల కాగితపు నిర్మాణాలు, ఇవి కర్రలతో మద్దతు ఇవ్వబడతాయి, గౌరవానికి చిహ్నంగా అందించబడతాయి. మాతృదేవత సోదరునిగా పరిగణించబడే పోతురాజు, ఒట్టి శరీరంతో చక్కగా నిర్మించబడిన వ్యక్తిచే ప్రాతినిధ్యం వహిస్తాడు, అతను ఒక చిన్న బిగుతుగా కప్పబడిన ఎర్రటి ధోతిని చీలమండల దగ్గర గంటలు ధరిస్తాడు అతని శరీరంపై పసుపు, పూసుకుంటాడు అతని నుదుటిపై కుంకుమ పోతురాజు ప్రతిధ్వనించే డప్పులకు నృత్యం చేస్తూ, ఊరేగింపులో పలహారం బండికి దగ్గరగా నృత్యం చేస్తాడు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 28 జులై 2025



# కలిసి కదులుదాం.. బలంగా పోరాడుదాం..













**టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య..**

**సంఘంలో చేరిన 77 మంది షాద్ నగర్ జర్నలిస్టులు..**

**సమస్యలపై పోరాడుతామని అగ్రనేతల హామీ..**

**జర్నలిస్ట్ కేపీ పై ప్రశంసల జల్లు.. సీనియర్ జర్నలిస్టులకు సన్మానం..**

**కొత్త పోరాటం మొదలైంది: రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయకుమార్**

**జర్నలిస్టు వృత్తి చాలా పవిత్రమైనది - లట్టుపల్లి మోహన్ రెడ్డి**

**కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన రంగారెడ్డి జిల్లా బ్యూరో ప్రతినిధులు**

**టిడబ్ల్యుఎఫ్ సభ్యత్వం తీసుకున్న షాద్ నగర్ మెజార్టీ సీనియర్ జర్నలిస్టులు**

**కనివిని ఎరుగనీ రీతిలో టిడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ డివిజన్ సమావేశం**









జర్నలిస్టులమంతా కలిసి కదులుదాం.. సమస్యలపై బలమైన పోరాటాలు చేద్దాం.. జర్నలిస్టుల సమస్యలు తీర్చేందుకు కృషి చేద్దాం.. దీనికోసం ఎవరినైనా ఎదిరిద్దాం.. అని టిడబ్ల్యూజెఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని నాగులపల్లి గ్రామ శివారులో గల స్వదేశీ కంట్రీ సైడ్ రిసార్ట్స్ లో సంఘం సమావేశం ఆదివారం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో 77 మంది నియోజకవర్గానికి చెందిన వివిధ మీడియాలకు సంబంధించిన జర్నలిస్టులు ఆయన సమక్షంలో టిడబ్ల్యూజేఎఫ్ సంఘంలో చేరారు. సీనియర్ జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఆంధ్రజ్యోతి పిసి ఇంచార్జ్ టంగుటూరి సంజయ్ కుమార్, ఈనాడు ప్రతినిధి రంగనాథ్, వార్త ప్రతినిధి జర్నలిస్ట్ కేపి, సీయాసత్ ఉర్దూ ప్రతినిధి మన్సూర్, ఆంధ్రప్రభ ప్రతినిధి సారాపు రమేష్, టీ న్యూస్ చంద్రశేఖర్, రాజ్ న్యూస్ రాకేష్, జీ తెలుగు ఖాజాపాషా, ఆర్ టివి సాయినాథ్ రెడ్డి, బిఆర్కె న్యూస్ ప్రతినిధి మచ్చేందర్, ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్టులు రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్యతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, జగన్, జిల్లా కార్యదర్శి సైదులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు,దేవేందర్, రఘుపతి రెడ్డి తదితరులకు బొకేలతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులను రాష్ట్ర నాయకులు సత్కరించారు. పలువురు జర్నలిస్టులకు సభ్యత్వ పత్రాలు ఇచ్చి సంఘంలో చేర్చుకున్నారు.

**పోరాటం మొదలైంది.. రాష్ట్ర అధ్యక్షుడు సోమన్న** గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎన్నో ఆశలు చూపి జర్నలిస్టులను మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో పయనిస్తుందని అన్నారు. ఈ క్రమంలో జర్నలిస్టుల పోరాటం మళ్ళీ మొదలు పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కేపీతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. గతంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా సంఘాన్ని కేపీ విస్తృతం చేసేందుకు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన వెళ్లిన తరువాత సంఘం కొంత బలహీన పడిందని, ఇప్పుడు మళ్లీ పుంజుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలు ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వానికి అంటగాగుతూ జర్నలిస్టుల సమస్యలను పక్కకు తోస్తున్నాయని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలు చాలా ఉన్నాయని జర్నలిస్టులు పెరుగుతున్నట్లే వారి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కానీ యూనియన్లు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సమస్య పైన రాష్ట్ర కమిటీ పిలుపుతో పోరాటాలు చేసి ముందడుగు వేయాలని అన్నారు. ప్రత్యక్ష పోరాటానికి తాము సిద్ధమవుతున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రతి చోట మహాసభలు ఏర్పాటు చేస్తున్నామని, మహాసభల తర్వాత పోరాటాలు విస్తృతం చేయాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**కేపీ భావజాలానికి ఈ సంఘమే కరెక్ట్..రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్** కవిగా, రచయితగా, కళాకారుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన జర్నలిస్టు కేపీ భావజాలానికి టీయూడబ్ల్యూజె సరైన సంఘమని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయకుమార్ అన్నారు. కేపీతో తాను కలిసి పనిచేశానని ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ముందుకు సాగామని ఆయన వివరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 నియోజకవర్గాలలో సంఘాన్ని విస్తృతం చేశామని స్పష్టం చేశారు. అక్రిడియేషన్, హెల్త్ కార్డులు, విద్య, ఇళ్ల స్థలాలు, ఇండ్ల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ జర్నలిస్టులు సంఘాలకు పునాదిరాళ్లని, వాళ్లు గట్టిగా ఉంటేనే పోరాటం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ ఇచ్చేలా పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలు పరిష్కరించడం మాత్రమే కాదు.. తమ సమస్యలను తాము పరిష్కరించుకోవాలని జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, వార్త బ్యూరో రఘుపతి, గణేష్, శ్రీనివాస్ చారి, చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు మాట్లాడారు.

**జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైంది : సీనియర్ జర్నలిస్టు ఎల్. మోహన్ రెడ్డి** జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైందని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు లట్టుపల్లి మోహన్ రెడ్డి అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ సభలో సభ్యత్వం తీసుకున్ననంతరం ఆయన మాట్లాడారు. ఏ పార్టీలకు రాజకీయాలకు సంబంధం లేకుండా యూనియన్లు ఉన్ననాడే జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని అన్నారు. పవిత్రమైన ఈ వృత్తిలో కొనసాగే వారు ఈ వృత్తికి మచ్చ తేకుండా మంచి పేరు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. స్వతహాగా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఇది కేవలం ఎంతో ఆసక్తితో చేసే ఉద్యోగం అని దీనివల్ల ఆర్థికంగా ఆశించడం తగదని పేర్కొన్నారు. ఇతర పనులు చేసుకుంటూనే ఈ వృత్తిలో కొనసాగాలని దీనిపైనే ఆధారపడితే కుదరదని తెలిపారు. ఈ వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న వారందరూ ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని వృత్తి పరంగా ఎదురయ్యే ఆటంకాలను అధిగమించాలని ఆయన సూచించారు. జాగ్రత్తగా మసులుకోవలసిన అవసరం ఉందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ ఫెడరేషన్ సంఘంలో ఉమ్మడి జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా ఆ తర్వాత రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉందని తిరిగి సొంత యూనియన్ కు రావడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో.. భవాని వేణు గోపాల్, టంగుటూరి సంజయ్ కుమార్, సరపు రమేష్ కుమార్, స్థానిక అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరసింహారెడ్డి, నరేష్, మన్సూర్ అలీ ఖాన్, లక్కాకుల రమేష్, రాజేష్, బొబ్బిలి ప్రవీణ్, సురేష్, బాలు, రుక్కయ్య, యాదయ్య, మధు, రవి, మసలీయుద్దీన్, ప్రభాకర్, ఆనంద్, వహీద్, మల్లేష్, దిశ ఆర్కే, విష్ణు, అశోక్, చక్రవర్తి, రమణ గౌడ్, లక్ష్మణ్, ఆంజనేయులు, రాజశేఖర్, నరేందర్, వెంకటేష్, లక్ష్మణ్, బండి గోపాల్, రవి కుమార్, వెంకటయ్య, హర్షద్, మూయిస్, కృష్ణ, సాయి, భైరవుని మహేష్, బూర్గుల రమేష్, రాజమౌళి రవీందర్ దర్శనం శంకర్, ఎస్పీ బాలు, చందర్ రాజ్, దర్శనం శంకర్, శ్రీహరి రాజు, జగన్, సందీప్, అశోక్, మల్చలం రాము, ఇక్బాల్, ఆలుగొండ సీనయ్య, ప్రవీణ్, శ్రీకాంత్, ఆంజనేయులు, మాజీద్, చంద్రశేఖర్, అరుణ్ కుమార్, ధర్మపాల్ సింగ్, రాజేందర్, ఖాజా షబ్బీర్, బాలేశ్వర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి.....

**నందాల ప్రతినిధి :**రాష్ట్రంలోని మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి, గిరిజన హక్కుల పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని స్థానిక ఓ ప్రైవేట్ సూరజ్ హోటల్ నందు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి ఆధ్వర్యంలో వివిధ గిరిజన సంఘాల ముఖ్య నాయకులతో, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షుడు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న నేటికీ రాష్ట్రంలోని లక్షలాదిమంది గిరిజనులకు కనీసం కూడు గూడు నీడ లేక పరితపిస్తున్నారని, ఇప్పటికీ రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేక దుర్భరమైన జీవితాలు జీవిస్తున్నారని అన్నారు. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ ఫలాలకు దూరం అవుతున్నారని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా గిరిజన జాతీ అభివృద్ధికి ప్రతి ఏటా ప్రభుత్వాలు కేటాయించే కోట్లాది రూపాయలు నిధులను దారి మళ్లించకుండా వినియోగించబడాలంటే చట్టసభలలో గిరిజనుల తరఫున ప్రాతినిత్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు. అందుకొరకై మన హక్కుల సంరక్షణ కొరకై సంకటితంగా మనమంతా కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉద్యమించాలన్నారు. రాష్ట్రంలోని గిరిజనులకు రాజకీయంగా మన్యం ప్రాంతాలకు పరిమితం చేయటం వలన మైదాన ప్రాంత గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా జరగవలసిన అన్యాయం భారీగా జరిగిపోయిందన్నారు. ఇకనైనా మేలుకొని మన హక్కులను కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చే ప్రతిపాదనను తీసుకోరాటం చాలా బాధాకరంగా ఉందన్నారు. అభివృద్ధికి నోచక ఇప్పటికీ దిక్కులేని స్థితిలో గిరిజన ప్రజానీకం జీవిస్తున్నారనే విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రహించాలన్నారు.జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ 1962 నుండి 67 వరకు చట్టసభలకు నిర్వహించిన ఎన్నికల్లో జిల్లాలను ఒక యూనిట్గా తీసుకొని రిజర్వేషన్ అందించడం వలన మైదాన ప్రాంతాల్లో అప్పటి ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉండేది. మైదాన ప్రాంతాల్లో కదిరి, కావలి, మాచర్ల, జగ్గయ్యపేట నాలుగు అసెంబ్లీ స్థానాలకు రిజర్వేషన్ కల్పించి చట్టసభలో ప్రాతినిధ్యం వహించారు కానీ 1967లో ప్రభుత్వ పాలన విధానాల్లో జరిగిన మార్పుల వలన జిల్లా యూనిట్ తీసుకోకుండా రాష్ట్ర యూనిట్ గా తీసుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతాలకే మాత్రమే గిరిజన రిజర్వేషన్ నియోజకవర్గం పరిమితమయ్యాయి. అలా చేయడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 2026 సంవత్సరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో శాసనసభ స్థానాలు 175 నుంచి 225 పెంపునకు కొత్తగా ఏర్పాటు కానున్న ఆ నియోజకవర్గాలలో రాష్ట్ర జనాభాలో సగ భాగంగా ఉన్న మైదాన ప్రాంత గిరిజనులకు సామాజికంగా, ఆర్థిక, రాజకీయ ఉద్యోగ రంగాలలో ప్రాతినిత్యం లభించేలా మనమందరం పోరాడవలసిన సమయం ఆసన్నమైందన్నారు. జాతి భవిష్యత్తు కోసం, అభ్యున్నతి కోసం, జాతీ వెలుగు కోసం, ఉద్యమ బాట మొదలుపెట్టి ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రతి గిరిజన ప్రాంతాల్లో చేరేలా పోరాడాలన్నారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘీభావం తెలిపి ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా



సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ రాగుల రాముడు, జాతీయ ఉపాధ్యక్షుడు సాయి నాయక్, జాతీయ గౌరవాధ్యక్షుడు విష్ణు నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం బాల నాయక్, జిపిఎస్ యువజన అధ్యక్షుడు హనుమంతు నాయక్, రాయలసీమ జిల్లాల ఇన్చార్జి కదిరి ప్రసాద్ నాయక్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు మంజు నాయక్, ఎన్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుంకన్న, తిరుపతి అధ్యక్షులు తేజ నాయక్, వైస్ ప్రెసిడెంట్ రాం బాలాజీ నాయక్, నాగ స్వామి నాయక్, వైస్ ఎంపీపీ శంకర్ నాయక్ సర్పంచ్ శివనాయక్, ఎంపిటిసి వెంకటేష్ నాయక్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు సుధాకర్ నాయక్, ఉపాధ్యక్షులు సాము నాయక్, సలాదారుడు నగేష్ నాయక్, రమేష్ నాయక్, లక్ష్మీ బాయి, నందమూరి నగర్ బాల నాయక్, జనార్దన్ నాయక్, శివుడు నాయక్, రామకోటి నాయక్, బాలు నాయక్, దుర్గా నాయక్, కటారి కృష్ణ నాయక్, లలిత్ నాయక్, సురేష్ నాయక్, పుల్లన్న నాయక్, వివిధ సంఘాల నేతలు హాజరయ్యారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## హరీశ్‌రావు వస్తున్నారనే సమాచారం పోలీసుల బందోబస్తు మధ్య అస్వస్థతకు గురైన విద్యార్థుల తరలింపు



**నాగర్‌కర్నూలు జిల్లా:** కేంద్రంలోని ఉయ్యాలవాడలో గల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌కు గురైన విద్యార్థులను బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పరామర్శించేందుకు వెళ్తున్న విషయం తెలియడంతో కాంగ్రెస్ ప్రభుత్వం భయపడిపోయింది. హరీశ్‌రావు వస్తున్నారన్న సమాచారం తెలియడంతో ఆస్పత్రి నుంచి విద్యార్థులను వెంటనే డిశ్చార్జి చేసి, పోలీసుల బందోబస్తు మధ్య ఇంటికి తరలించారు. కాగా, విద్యార్థులకు పూర్తిగా నయం కాకముందే డిశ్చార్జ్ చేయడం పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో ఉన్న మహాత్మాజ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో రాత్రి భోజనం చేసిన తర్వాత విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో 79 మంది బాలికలను పాఠశాల సిబ్బంది దవాఖానకు తరలించారు. ప్రస్తుతం అందరి పరిస్థితి నిలకడగా ఉన్నదని వైద్యులు వెల్లడించారు. 12 మంది డిశ్చార్జి అవగా, ఇంకా 67 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు. పూర్తిగా తోడుకోని పెరుగు తినడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు తెలుస్తున్నది.

## గుండెపోటుతో తండ్రి మృతి అంత్యక్రియలకు దాతల కోసం కూతుర్ల ఎదురుచూపులు

- చేతిలో చిల్లి గవ్వలేక దిక్కు తోచని స్థితిలో ఇద్దరు కూతుర్లు
- ఆర్థిక సాయం అందించాలని వేడుకోలు



**రాయికల్, జులై, 27 :** ఓ నిరుపేద తండ్రి గుండెపోటుతో ఆదివారం ఉదయం మృతి చెందాడు. దీంతో అంత్యక్రియలు నిర్వహించాల్సిన కూతుర్లు తమ చేతిలో చిల్లి గవ్వలేక తల్లడిల్లుతున్నారు. దిక్కు తోచని స్థితిలో ఆర్థిక సాయం కోసం ధీనంగా వేడుకుంటున్న తీరు అందర్నీ కలిచివేస్తోంది. స్థానికుల కథనం ప్రకారం.. రాయికల్ పట్టణంలోని రోడ్డు పక్కన కొన్ని సంవత్సరాల నుండి ఒక గుడిసెలో నరాల జహంగిర్ (58) కమ్మరి పని నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.జహంగీర్ కు భార్య, ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉండగా సంవత్సర క్రితం కుమారుడు ప్రమాదవసత్తు మృతి చెందాడు. ప్రస్తుతం భార్య అనారోగ్య బారిన పడింది. కాగా జహంగీర్ అనారోగ్యంతో మృతి చెందడంతో అతడి కుటుంబం దిక్కు తోచని స్థితిలో పడింది. తండ్రి మృతి చెందడం చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో చనిపోయిన తండ్రి అంతక్రియలు ఎలో నిర్వహించాలో తెలియక తన తండ్రి అంతక్రియలకు తోచిన సహాయం చేయాలంటూ తన కూతుర్లు అక్కడున్న వారిని ప్రాధేయపడడం అందరినీ కలిసి వేసింది.దీనికి తోడు రోజువారి పని చేసుకుంటే తప్ప తమ కుటుంబం నడవని పరిస్థితిల్లో ఉందని వాపోయారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. జహంగీర్ కుటుంబానికి మనసున్న వారు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మీది ప్రజా ప్రభుత్వం కాదు ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ :** కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు.. ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం అని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ గురుకుల పాఠశాలలో చోటు చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు.బీఆర్ఎస్ పార్టీ అంటే ఇంత భయమైనప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొని పాలన చేయవచ్చు కదా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం. మీ కాంగ్రెస్ పాలన చూసి తెలంగాణలో పెళ్లయిన జంటలు పిల్లలను కనడానికి కూడా జంకుతున్నరు. ఇప్పటికే కన్న బిడ్డలను మీ బడులకు పంపడానికి భయపడుతున్నరు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.మీరు మాత్రం ఇవేమీ పట్టనట్టుగా మా భావితరాల భవిష్యత్తును బొంద పెట్టి 'ఆంధ్ర' బీజేపీ కాంట్రాక్టర్ సీయం రమేష్ తో కలసి భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తమంటున్నరు! కేవలం మీ అన్నదమ్ముల భవిష్యత్ బాగుంటే చాలా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.

## సైబరాబాద్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు 1318 మంది అరెస్ట్



**హైదరాబాద్ :** సైబరాబాద్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ టెస్టుల సందర్భంగా ఒక్క జులై నెలలోనే 1318 మంది పట్టుబడినట్లు సైబరాబాద్ పోలీసులు తెలిపారు. ఇందులో 38 మందికి జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు. మరో 31 మందికి జరిమానా విధించారు. ఇక శనివారం రాత్రి నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ టెస్టుల్లో 120 మంది పట్టుబడినట్లు తెలిపారు. 71 మంది బైకర్లు, నలుగురు ఆటో డ్రైవర్లు, 43 మంది ఫోర్ వీలర్ డ్రైవర్లు, ఇద్దరు హెవీ వెహికల్ డ్రైవర్లు ఉన్నారు.106 మంది నిందితుల రక్తంలో ఆల్కహాల్ సాంద్రత 35 %ఎస్త్ర/100 ఎశ్రీ% నుండి 200 %ఎస్త్ర/100 ఎశ్రీ% వరకు ఉంది. మరో ఎనిమిది మందికి 201 %ఎస్త్ర/100 ఎశ్రీ% నుండి 300 %ఎస్త్ర/100 ఎశ్రీ% వరకు ఉంది. ఇంకో ఆరుగురిలో 301 %ఎస్త్ర/100 ఎశ్రీ% నుండి 500 %ఎస్త్ర/100 ఎశ్రీ% వరకు ఉన్నాయి. వీరందరిని కోర్టు ముందు హాజరు పరిచి శిక్ష విధిస్తామన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. ఎవరైనా మద్యం మత్తులో వాహనం నడుపుతూ ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, వారిపై బీఎన్ఎస్ సెక్షన్ 105 కింద కేసు నమోదు చేయబడుతుంది. సెక్షన్ కింద గరిష్ఠంగా 10 ఏండ్ల జైలు శిక్ష, జరిమానా విధించబడును.

## మీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూస్తూ ఊరుకోం మళ్లీ గురుకుల బాట పడతాం



**హైదరాబాద్:** రాష్ట్రంలోని గురుకులాల్లో జరుగుతున్న వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటలను హ్యూమన్ రైట్స్ కమిషన్ సుమోటోగా తీసుకుని విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనలపై సుమోటోగా కేసు స్వీకరించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రెండు చేతులు జోడించి అభ్యర్థించారు. నాగర్ కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో నిన్న రాత్రి కలుషితాహారంతో అస్వస్థతకు గురైన విద్యార్థినిలను హరీశ్‌రావు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ..గురుకుల విద్యార్థుల గురించి పట్టించుకోవా? బావి భారత పౌరులైన ఈ విద్యార్థుల భవిష్యత్తుపైన మీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని సీఎం రేవంత్ రెడ్డిపై ధ్వజమెత్తారు. పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టడం కూడా చేతకాదా ఈ ప్రభుత్వానికి అని ప్రశ్నించారు. బాలల దినోత్సవం నాడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కడైనా ఫుడ్ పాయిజన్ అయితే అధికారులను సస్పెండ్ చేస్తా అని ప్రగల్బాలు పలికాడని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి.. నువ్వే విద్యాశాఖ మంత్రివి. నీ సొంత జిల్లా మహబూబ్ నగర్ లో విద్యార్థులు ఆస్పత్రి పాలైతే కూడా స్పందించవా అని నిలదీశారు. అందాల పోటీల్లో లక్ష రూపాయలకు ప్లేట్ భోజనం పెట్టావు%ొ% అందాల భామలను చూడడానికి అందాల పోటీలకు ఐదుసార్లు పోయావు. మరి అనారోగ్యానికి గురైన ఈ పిల్లలను చూడడానికి ఆసుపత్రికి రావా అని నిలదీశారు. ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలు ఆసుపత్రి పాలైతుంటే వాళ్ళని పరామర్శించాలని ఎందుకు మీకు అనిపించదు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు నిలదీశారు. వారికి మంచి భోజనం పెట్టాలని ఎందుకు నీకు అనిపించదని ప్రశ్నించారు.ఇంటిగ్రేటెడ్ స్కూలు పెడతా అని డబ్బా కొట్టిన రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాల్లో ఒక్క ఇటుక పెట్టింది లేదు. ఒక స్కూల్ కట్టింది లేదు అని హరీశ్‌రావు విమర్శించారు. ఉన్న గురుకుల విద్యార్థులకు అన్నం పెట్టకుండా ఏడిపించే పరిస్థితి రాష్ట్రంలో ఉందని మండిపడ్డారు. "ఒక విద్యార్థిని తల్లి రూప అనే మహిళ నన్ను కలిశారు. వారు బండై గుట్ట గ్రామం కొల్లాపూర్ నుంచి వచ్చారు.. నిన్న వారి బిడ్డ కలుషిత ఆహారం తిని ఆసుపత్రిపాలైందని తెలిసి వచ్చింది. ఆదివారం రోజు విద్యార్థులకు పెట్టవలసింది పూరి, చపాతి. కానీ ఉదయం పెట్టింది సాంబారు అన్నం. ఆ సాంబార్లో కూడా పురుగులు వచ్చాయని ఆ తల్లి స్వయంగా చూసి చెప్పింది. " అని తెలిపారు. గురుకులాల్లో మెనూ కూడా ఈ ప్రభుత్వం పాటించడం లేదని తెలిపారు. ప్రతీరోజు ఏదో ఒక జిల్లాలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటివరకు అన్ని జిల్లాలో రోజుకి 100 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్నారు అని తెలిపారు. ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన సంఘటన అని మండిపడ్డారు.ఆరు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేసి వారి జీవితాలతో రేవంత్ రెడ్డి చెలగాటమాడుతున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. పిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడకండని సూచించారు. బీఆర్ఎస్ మీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూస్తూ ఊరుకోదు.. మళ్లీ గురుకుల బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. హ్యూమన్ రైట్స్ కమిషన్ సుమోటోగా తీసుకొని రాష్ట్రంలో గురుకుల హాస్టల్స్ లో జరుగుతున్న సంఘటనలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. దీన్ని సుమోటోగా తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని రెండు చేతులు జోడించి అభ్యర్థిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోండని కోరారు.

## జూరాలకు భారీ వరద 12 గేట్లు ఎత్తివేత



**మహబూబ్ నగర్ జిల్లా:**ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి పెద్ద ఎత్తున ఇన్‌ఫ్లో రావడంతో జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్టులోకి ప్రవేశించే వరద నీటి ప్రవాహం 75,000 క్యూసెక్కులుగా నమోదైంది. వరద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమై 12 గేట్లను ఎత్తి దిగువన శ్రీశైలం వైపు విడుదల చేశారు.ఇదిలా ఉండగా, జూరాల స్పిల్‌వే ద్వారా ప్రస్తుతం 47,000 క్యూసెక్కుల నీరు విడుదల వుతుండగా. పవర్ హౌస్ ద్వారా 34,286 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. కొయిలసాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కులు, నెట్టంపాడు లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కులు, ఎడమ కాల్వ (%ూవీజ%) ద్వారా 550 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 480 క్యూసెక్కులు, ఆర్‌డీఎస్ లింక్ కాల్వ ద్వారా 150 క్యూసెక్కులు, పారలల్ కెనాల్ ద్వారా 200 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్-ద్వారా 750 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం డిమాండ్లు కలిపి 72,445 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టు నుంచి విడుదల అవుతోంది. జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు (9.657 టీఎంసీలు సామర్థ్యం) కాగా, ప్రస్తుతం నీటిమట్టం 317.680 మీటర్ల (1,042.257 అడుగులు) వద్ద ఉంది. ప్రాజెక్టులో మొత్తం నీటి నిల్వ 7.991 టీఎంసీలు ఉండగా, లైవ్ స్టోరేజ్ 4.284 టీఎంసీలుగా ఉంది.వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పర్యవేక్షణను మరింత కఠినంగా నిర్వహిస్తున్నారు. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లో నివసిస్తున్నప్రజలు అప్రమత్తంగాఉండాలనిఅధికారులుహెచ్చరించారు

## రంగనాయక సాగర్‌పై హాఫ్ మారథాన్ భారీగా పాల్గొన్న అథ్లెట్లు



**సిద్దిపేట:** సిద్దిపేటలో ఏటా నిర్వహించే హాఫ్ మారథాన్ ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం ఉదయం సిద్దిపేట శివారు లోని రంగనాయక సాగర్ రిజర్వాయర్ కట్టపై హాఫ్ మారథాన్‌ను నిర్వహించారు. సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు శాఖ సహకారంతో హాఫ్ మారథాన్-3కి సిద్దిపేటతోపాటు ఇతర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో అథ్లెట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ రఘునందన్‌రావు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుతోపాటు జిల్లాస్థాయి అధికారులు, పలువురు సినీ నటులు పాల్గొన్నారు. 5%ఖ, 10ఖ, 21ఖ% రన్‌లో మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు.2023 మార్చి 8న సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఏర్పాటైంది. ప్రస్తుతం 200 మందికి పైగా సభ్యులు ఉన్నారు. పరుగెత్తుతూ.. ఆరోగ్యంగా జీవిద్దాం అనే లక్ష్యంతో ఆవిర్భవించిన ఈ సంఘంలో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వివిధ వృత్తులు, వయసుల వారున్నారు. వివిధ ప్రాంతాల్లో జరిగే పోటీల్లో అసోసియేషన్ సభ్యులు పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. 100 మంది మారథాన్ స్థాయికి ఎదిగారు.సిద్దిపేట వేదికగా హాఫ్ మారథాన్ నిర్వహణకు రెండు నెలలుగా కసరత్తు చేశారు. 40 మందితో కార్యనిర్వాహక కమిటీ ఏర్పాటైంది. సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేశారు. రెండు నెలల కిందట ఆన్‌లైన్‌లో నమోదు ప్రారంభించారు. హాఫ్ మారథాన్‌లో 300 మంది, 10 కి.మీ. విభాగంలో 250 మంది, 5 కి.మీ. విభాగంలో 2550 మంది నమోదు చేసుకున్నారు

## తండ్రిని మార్చిన సృష్టి డాక్టర్ నమ్రత అరెస్టు



**హైదరాబాద్:** తండ్రిని మార్చిన వ్యవహారంలో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతను గోపాలపురం పోలీసులు అరెస్టు చేశారు. ఆమెతోపాటు ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లను అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం ముగ్గురినీ గాంధీ దవాఖానకు తరలించారు. రాత్రి 2 గంటల వరకు సిబ్బందిని ప్రశ్నించిన పోలీసులు, పలు కీలక పత్రాలతోపాటు వీర్యకణాల శాంపిల్స్ తీసుకెళ్లారు. సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌కు ఇండియన్ స్పెర్మ్ టెక్ సంస్థకు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు.ఓ మహిళ భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని వైద్యురాలు నమ్రతను ఆశ్రయించగా.. వేరే వ్యక్తి స్పెర్మ్ ద్వారా గర్భం దాల్చేలా చేశారు. జన్మించిన మగబిడ్డ ఆరోగ్యం క్షీణించింది. పరీక్షలు నిర్వహించగా క్యాన్సర్ అని తేలింది. దీంతో తల్లిదండ్రులు శిశువుకు డీఎన్ఏ టెస్ట్ చేయించారు. శిశువు డీఎన్ఏ, భర్త డీఎన్ఏతో వేరుగా ఉండటంతో ఆ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తెలంగాణ టాస్క్‌ఫోర్స్ పోలీసులు విజయవాడ వెళ్లి, దవాఖాన నిర్వాహకురాలు నమ్రతతో పాటు సెంటర్‌లో పని చేస్తున్న ఏడుగురిని అరెస్ట్ చేశారు. 2019లో కూడా ఒక కేసుకు సంబంధించి డాక్టర్ నమ్రత అరెస్టయ్యారు. సరోగసి ద్వారా బిడ్డను అందిస్తామంటూ విశాఖకు చెందిన దంపతుల నుంచి రూ.12.5 లక్షలు తీసుకుని, ముఖం చాటేశారు.బాధితుల ఫిర్యాదు మేరకు సికింద్రాబాద్ గోపాలపురం పోలీసులు కేసు నమోదు చేశారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దవాఖాన లైసెన్స్‌ను ఐదేండ్లపాటు రద్దు చేసింది. ఆ తర్వాత 2020లో డాక్టర్ కరుణ పేరుతో లైసెన్స్ తీసుకుని దవాఖాన నిర్వహి స్తున్నట్టు పోలీసులు గుర్తించారు. శనివారం రెవెన్యూ, పోలీస్, వైద్యశాఖల అధికారులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో తనిఖీ చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన 50 మంది స్పెర్మ్‌ను గుర్తించారు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపి.. వీర్యం సేకరిస్తున్నారని అధికారులు తెలిపారు. సృష్టి సెంటర్ మోసాల చరిత్ర పిల్లలు లేని దంప తులను లక్ష్యంగా చేసుకుని, సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ వైద్యవ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిం చింది. ఏజెంట్లను నియమించుకుని, సరోగసి కోసం పేద మహిళలకు ఎర వేస్తున్నారు. డబ్బు ఆశ చూపి ఐవీఎఫ్ విధానం ద్వారా గర్భధారణ చేయించి, పసికందులను విక్రయించిన చరిత్ర యూనివర్సల్ సృష్టి సెంటర్‌ది అని వైద్యవర్గాలు తెలిపాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖ, బెంగళూరు, భువనేశ్వర్, కోల్‌కతాలోనూ డాక్టర్ నమ్రత సృష్టి పేరుతోనే ఐవీఎఫ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాలు నిర్వహించి, నిరుపేద మహిళలను గుర్తించి.. వారికి డబ్బు ఆశ చూపి.. ఈ వ్యవహారం నడుపుతున్నట్టు తెలిసింది. విశాఖలో 2010లో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఫిర్యాదులు రావడంతో ఆ దవాఖానను యూనివర్సల్ సృష్టి సెంటర్‌గా మార్చారు.

## యువతులతో అర్ధనగ్న డ్యాన్సులు సడెన్ ఎంట్రీ ఇచ్చిన పోలీసులు



**హైదరాబాద్:** కొండాపూర్‌లో భారీ రేవ్ పార్టీని పోలీసులు భగ్నం చేశారు. ఓ సర్వీస్ అపార్ట్మెంట్‌లో రేవ్ పార్టీ చేసుకుంటున్న 9మందిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి భారీఎత్తున డ్రగ్స్, మద్యం బాటిళ్లు, ఆరు కార్లు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. కాగా, ఈ వ్యవహారంలో మొత్తం 11మందిపై కేసు నమోదు అయ్యింది. విజయవాడకు చెందిన నాయుడు అలియాస్ వాసు, శివం రాయుడు అనే ఇద్దరు మరికొంతమందితో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. వీరంతా వీకెండ్ సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జల్సారాయుళ్లను హైదరాబాద్ కొండాపూర్‌కి తీసుకు వచ్చి సర్వీస్ అపార్ట్మెంట్లలో రేవ్ పార్టీ నిర్వహిస్తుంటారు.ఈ క్రమ ంలోనే శనివారం నాడు ఏపీకి చెందిన కొంతమంది వ్యక్తులను అలాగే యువతులను తీసుకువచ్చి రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సదరు అమ్మాయిలతో అసభ్యకర నృత్యాలు చేయిస్తూ మందు, చిందు, డ్రగ్స్ లో మునిగిపోయారు. అయితే రేవ్ పార్టీ విషయమై శనివారం రాత్రి పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు ఎస్పై సంధ్య బాలరాజు, సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో మొత్తం 9 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 2.08 కేజీల గంజాయి, 50 గ్రాముల ఓజీ కుష్, 11.57 గ్రాముల మ్యాజిక్ ముష్రూమ్, 1.91 గ్రాముల చెరస్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అలాగే నాలుగు కార్లు, 11 సెల్ ఫోన్లు సీజ్ చేశారు. కాగా, ప్రధాన నిందితులను ఏపీకి చెందిన వాసు, శివం రాయుడుగా పోలీసులు గుర్తించారు. వీరంతా ముఠాగా ఏర్పడి గుట్టుచప్పుడు కాకుండా ఈ వ్యవహారం సాగుస్తున్నారని ఎస్పై సంధ్య బాలరాజు తెలిపారు.డబ్బులుండి సరదాగా గడపాలని అనుకునే వారిని నిందితులు వారానికి రెండ్రోజులపాటు హైదరాబాద్‌కు తీసుకువచ్చి ఎంజాయ్ చేయించి తీసుకెళుతారని పేర్కొన్నారు. పక్కా సమాచారం మేరకు వారిని అరెస్టు చేసినట్లు చెప్పారు. అరెస్టయిన వారిలో కింగ్ కెన్ షేర్ రాహుల్ అనే వ్యక్తి డ్రగ్స్ తెప్పించే వాడని వెల్లడించారు. పట్టుపడిన వారిలో ప్రవీణ్ కుమార్, అశోక్ కుమార్, సమ్మెల సాయికృష్ణ, జోసఫ్, తోట కుమారస్వామి, అడపా యశ్వంత్ శ్రీ దత్, నంద, సమతా తేజ ఉన్నట్లు తెలిపారు. వీరితోపాటు మరో ముగ్గురిపైనా కేసు నమోదు చేసినట్లు ఎస్పై సంధ్యా బాలరాజు వెల్లడించారు. నిందితులను పట్టుకున్న అనంతరం శేర్లింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. కాగా, ఘటనపై పూర్తి దర్యాప్తు జరుగుతోంది.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సోమవారం,
28 జులై 2025



# ఏపీకి మరో భారీ పరిశ్రమ ప్రభుత్వం అనుమతులు జారీ

**అమరావతి:** కడప జిల్లా సున్నపురాళ్ల పల్లెలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ఫ్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. స్టీల్ ఫ్లాంట్ ఏర్పాటుకు జేఎస్‌డబ్ల్యూ ఏపీ స్టీల్ లిమిటెడ్ ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.4,500 కోట్ల పెట్టుబడితో మొదటిదశ, రూ.16350 కోట్లతో రెండో దశ పనులు చేపట్టే ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదించింది. జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ఫ్లాంట్ లిమిటెడ్‌కు ప్రోత్సాహకాలిస్తూ, ప్యాకేజీని విస్తరిస్తూ ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విద్యుత్, నీటి కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పన చర్యలకి ఆమోదించింది. సున్నపురాళ్ల పల్లె పరిధిలో ఎకరా రూ. 5 లక్షల చొప్పున 1100 ఎకరాల భూములని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. జనవరి 2026 నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు ప్రారంభించాలని




నిర్దేశించింది ఏపీ ప్రభుత్వం. ఏప్రిల్ 2029 నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించాలని దిశానిర్దేశం చేసింది.జనవరి 2031 నాటికి స్టీల్ ఫ్లాంట్ రెండో దశ పనులు ప్రారంభిస్తామని ప్రతిపాదనల్లో తెలిపింది జేఎస్‌డబ్ల్యూ ఏపీ స్టీల్ లిమిటెడ్ సంస్థ. ఏప్రిల్ 2034 నాటికి స్టీల్ ఫ్లాంట్ రెండో దశ పనులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభిస్తామని జేఎస్‌డబ్ల్యూ సంస్థ ప్రతిపాదించింది. ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఇచ్చిన ప్రతిపాదలనలను ఆమోదిస్తూ ఆదేశాలిచ్చింది ఏపీ ప్రభుత్వం. స్టీల్ ఫ్లాంట్ ఏర్పాటు సంస్థకు ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు ఇవ్వాలని తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్, జలవనరులు, పరిశ్రమలు, రెవెన్యూ, ఆర్థిక శాఖ అధికారులని ప్రభుత్వం ఆదేశించింది. ఏపీఐఐసీ వీసీ అండ్ చైర్మన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్‌కు ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పరిశ్రమలు వాణిజ్య శాఖ కార్యదర్శి వై.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

# బద్వేల్‌లో ఉప ఎన్నిక ఆదినారాయణరెడ్డి ఏమన్నారంట

**కడప :** కడపజిల్లాలో బద్వేల్ ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉందని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తెలిపారు. ఒకవేళ ఉప ఎన్నిక వస్తే బీజేపీని గెలిపించుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏ ఉపఎన్నిక వచ్చినా కూటమి తరపున పోటీ చేసే అభ్యర్థి గెలిచేలా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపడాలని, బీజేపీ వాటా బీజేపీకి ఇవ్వాలని కోరారు.: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాంలో వేల కోట్ల అవినీతికి జగన్ పాల్పడ్డారని ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) కడపలో ఆదినారాయణరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ అరెస్టుకు ముహూర్తం దగ్గర పడిందని చెప్పుకొచ్చారు.బీజేపీ లేకపోతే, అన్నివిధాలుగా సహకారం ఇవ్వకపోతే కూటమి ప్రభుత్వం స్థిరంగా ఉండే పరిస్థితి కాదని తెలిపారు. కూటమిలో ప్రభుత్వ కార్యక్రమాల్లో బీజేపీకి



ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సారథ్యంలో కూటమిలో బీజేపీకి తగిన ప్రాధాన్యం దిశగా ముందుకు వెళ్లాలని కోరారు. కడప జిల్లాలో బద్వేల్ ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఒకవేళ ఉప ఎన్నిక వస్తే బీజేపీని గెలిపించుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి.ఏ ఉపఎన్నిక వచ్చినా కూటమి తరపున పోటీ చేసే అభ్యర్థి గెలిచేలా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపడాలని, బీజేపీ వాటా బీజేపీకి ఇవ్వాలని కోరారు. ఏపీలో అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకం వెనుక కేంద్రంలోని మోదీ ప్రభుత్వ సహకారం, నిధుల కేటాయింపు ఉందని స్పష్టం చేశారు. కూటమిలో కీలక భాగస్వామి అయిన జనసేన కూడా బీజేపీకి సహకరించాలని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సూచించారు.

# చిటికెలో తిరుమల శ్రీవారి దర్శనం ఇదిగో ఇలాగా

**తిరుమల :** తిరుమలలో కొలువు తీరిన ఆ దేవదేవుడు, కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రపంచ వ్యాప్తంగా భక్తులున్నారు. ఆ స్వామి వారిని దర్శించుకునేందుకు వారంతా ముందస్తు ప్రణాళికతో తిరుమలకు తరలి వస్తారు. కానీ ఏ మాత్రం ముందస్తు ప్రణాళిక లేకుండా ఆ కొండల్లో కొలువైన ఆ కోనేటి రాయుడిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు శ్రీవారి దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పలు రకాల సులువైన ఏర్పాట్లు చేసింది. అవి ఏమంటే..ప్రతి రోజూ తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్‌లో శ్రీవారి దర్శనం కోసం టోకెన్లు జారీ చేస్తారు. భక్తులు క్యూ లైన్‌లో తమ ఆధార్ కార్డును చూపించి, ఈ టోకెన్లను పొందవచ్చు.చిన్న పిల్లలున్న వారికి ప్రత్యేక కోటా ఉంటుంది. ఏడాది లోపు పిల్లలున్న తల్లిదండ్రులకు సుపథం మార్గంలో ఉచిత దర్శనాన్ని కల్పిస్తారు.వృద్ధులూ, దివ్యాంగుల కోసం ఆన్‌లైన్‌లో రోజుకు 750 టికట్లు కేటాయిస్తారు.అనారోగ్యంతో ఉన్న వారిని బయోమెట్రిక్ ద్వారం నుంచి లోపలికి పంపుతారు. ఈ విషయాన్ని ముందుగా వైకుంఠం 1 దగ్గరున్న టికెట్ తనిఖీ సిబ్బందికి తెలియజేయాలి.భారత సైన్యంలో పని చేసేవారికి అంటే ఫీల్డ్ స్టాఫ్‌కు రూ. 300 టికట్ నేరుగా ఇస్తారు.టీటీడీకి చెందిన అశ్విని ఆసుపత్రిలో రక్తదానం చేసిన వారికి సుపథం మార్గంలో ప్రవేశం కల్పిస్తారు. రోజుకు ఐదుగురికి మాత్రమే అవకాశం ఉంటుంది.తిరుపతిలోని అలిపిరి దగ్గరున్న సప్తగోప్రదక్షిన మందిరంలో శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం నిర్వహిస్తారు దీనికి రూ 1600 టికెట్ చెల్లించి టికెట్



తీసుకోవాలి. హోమం అనంతరం అక్కడి అధికారి స్టాంప్ వేసి ఇస్తే ఇద్దరికి రూ. 300 టికెట్లు ఇస్తారు.శ్రీవారి దర్శనానికి వచ్చే విదేశీయులకు, ప్రవాస భారతీయులకు ప్రత్యేక ప్రవేశ దర్శనం ఉంటుంది. భారత్ నుంచి తిరుగు ప్రయాణం మాసంలోపు ఉంటే పాస్ పోర్టులో ఆ తేదీనీ, ఇమిగ్రేషన్ స్టాంపునీ చూపిస్తే రూ. 300 టికెట్ ఇస్తారు.ఆంధ్రప్రదేశ్ నానరెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్‌టీఎస్) ద్వారా వీఐపీ బ్రేక్ దర్శనాల్ని అనుమతిస్తారు. రోజుకు 100 మందికి ప్రవేశం ఉంటుంది. దీనికి ప్రవాసాంధ్రులు అర్హులుతిరుమలలో కల్యాణం చేసుకున్న వధూవరులకు, వారి కుటుంబ సభ్యులకు కల్యాణోత్సవం టికెట్లు కేటాయిస్తారు. అందుకు వివాహ ధృవీకరణ పత్రంతోపాటు పోటోలను చూపించాలి. తెలుగు రాష్ట్రాల్లోని ఏ ప్రాంతాలో పెళ్లి చేసుకున్న కొత్తదంపతులైనా ఈ ప్రత్యేక దర్శనం చేసుకోవచ్చు శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టుకు రూ. 10 వేలు విరాళం ఇచ్చి, రూ. 500 చెల్లించి టికెట్ తీసుకునే భక్తులకు శ్రీవాణి దర్శన టికెట్లను ఇస్తారు. 1500 శ్రీవాణి టికెట్లలో ఆన్‌లైన్‌లో 500, రేణుగుంట విమానాశ్రయంలో 200, తిరుమల జేఈవో కార్యాలయం వెనుక ఉన్న శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో 800 టికెట్లు ఇస్తారు.తెలుగు రాష్ట్రాల శాసనసభ, శాసనమండలి సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఇచ్చే సిఫార్సు లేఖలతో వీఐపీ బ్రేక్ దర్శనంతోపాటు వసతి సదుపాయం కల్పిస్తారు.అలాగే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సిఫార్సు లేఖలతో ఈ అవకాశం దొరుకుతుంది. రోజుకు దాదాపు 4 వేల వరకు ఈ టికెట్లను జారీ చేస్తారు. ముఖ్యమైన ఉత్సవాలు, భక్తుల రద్దీ సమయాల్లో ఈ వీటిని రద్దు చేసే అధికారం టీటీడీకి ఉంది.శ్రీవారికి విరాళాలు అందించే దాతలకు టీటీడీ ప్రత్యేక దర్శనాలకు అనుమతి ఇస్తుంది. అందులో రూ. లక్ష నుంచి రూ. కోటిన్నర వరకూ విరాళాలను అందించిన వారికి డోనర్ పుస్తకాన్ని అందజేస్తారు. కుటుంబలోని ఐదుగురికి ఈ దర్శనభాగ్యం కలుగుతుంది.ఇక గోవింద నామ కోటి రాసిన యువతకు వీఐపీ దర్శనం చేసుకొన అవకాశా న్నిసో ుంది.25లేదాఅంతకంటేతక్కువవయస్సున్న యువకులు అర్హులు

# తమ మనోభావాలను దెబ్బతీస్తున్నారు
## వైసీపీకి పోలీస్ అసోసియేషన్ స్ట్రాంగ్ వార్నింగ్

**చిత్తూరు:** పోలీసు అధికారులపై వైసీపీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు చిత్తూరు జిల్లా పోలీస్ అసోసియేషన్ అధికారులు. వైసీపీ నాయకులు అంబటి రాంబాబు, భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపీ విజయనందరెడ్డి చిత్తూరు జిల్లా పోలీసు అధికారులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై పోలీస్ అసోసియేషన్ అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు వైసీపీ నేతలని టార్గెట్ చేసి ఇబ్బందులకు గురిచేశారంటూ అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సరికావని పేర్కొన్నారు పోలీస్ అసోసియేషన్ అధికారులు.చిత్తూరులో వైసీపీ నాయకుడు ఎంసీ విజయానంద రెడ్డి బర్త్ డే సందర్భంగా చోటు చేసుకున్న ఘర్షణ వివాదంపై చట్టపరంగా పోలీసులు వ్యవహరిస్తే టూటౌన్ సీఐ, ఎస్ఐలపై విజయానంద రెడ్డి వ్యక్తిగత ధూషణలు చేయడం, అశ్లీల




వ్యాఖ్యలకు పాల్పడటం పోలీసు శాఖ గౌరవాన్ని దిగజారుసో ుందని పోలీస్ అసోసియేషన్ అధికారులు చెప్పుకొ చ్చారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గన్‌మెన్ దిండ్లు, దుప్పట్లు మోసుకెళ్లడంపై గన్‌మెన్‌ను సస్పెండ్ చేస్తే భూమన కరుణాకర్ రెడ్డి చిత్తూరు ఎస్పీపై చేసిన వ్యాఖ్యలు అభ్యంత రకరంగా ఉన్నాయని తెలిపారు. చిత్తూరు జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలా చట్టబద్ధంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఇటువంటి తప్పుడు అనుచిత వ్యాఖ్యల ద్వారా పోలీసు వ్యవస్థ మనోభావాలను దెబ్బతీసే విధంగా వైసీపీ నేతలు ప్రవర్తించకూడదని హితవు పలికారు. పోలీసు వ్యవస్థ ప్రతిష్టను దిగజారిచ్చే తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని పోలీస్ అసోసియేషన్ అధికారులు హెచ్చరించారు.

# సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వ్యవహారం సంచలన విషయాలు వెలుగులోకి

**హైదరాబాద్:** యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో అక్రమ సరోగసీ, పిల్లల అమ్మకపు రాకెట్‌ను ఛేదించామని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు ఆదివారం జులై 27) డీసీపీ రష్మీ పెరుమాళ్ వెల్లడించారు. ఒక జంట 2024 ఆగస్టులో సంతాన సాఫల్యం కోసం యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను సంప్రదించారని వెల్లడించారు. డా. నమ్రత వారికి సరోగసీ చేయించుకోవాలని సూచించారని తెలిపారు. ఆ క్లినిక్ ద్వారా సరోగసీ తల్లిని ఏర్పాటు చేస్తామని దంపతులని నమ్మించారని అన్నారు. తొమ్మిది నెలల పాటు ఆ జంట క్లినిక్‌కు డబ్బులు చెల్లించారని గుర్తుచేశారు. 2025 జూన్‌లో సరోగసీ తల్లికి విశాఖపట్నంలో అబ్బాయి పుట్టాడని, డెలివరీ ఛార్జీలు చెల్లించి బిడ్డను తీసుకెళ్లాలని దంపతులకి సమాచారం అందించారని చెప్పుకొచ్చారు. బిడ్డను డా. నమ్రత అప్పగించి, తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి, తప్పుడు డీఎన్‌ఏ సృష్టించారని అన్నారు. ఆ తర్వాత భార్యభర్తల వీర్యం, అండంతో బిడ్డ వారికి పుట్టినట్లుగా నమ్మించారని తెలిపారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఆ జంట నుంచి మొత్తం రూ. 35 లక్షలకు పైగా వసూలు చేసిందని వెల్లడించారు. తర్వాత, ఆ జంట డీఎన్‌ఏ పరీక్ష చేయించుకోగా, బిడ్డ డీఎన్‌ఏ వారికి అసలు సరిపోలేదని తేలిందని నార్త్ జోన్



డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.ఆ దంపతులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ని సంప్రదించగా, వారికి ఎలాంటి పత్రాలు ఇవ్వకుండా, డాక్టర్ నమత్ర కొడుకు బెదిరించారని... నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. డాక్టర్ నమ్రత పెద్దఎత్తున అక్రమ సరోగసీ, సంతాన సాఫల్య ట్రీట్‌మెంట్ నిర్వహిస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని వివరించారు.డాక్టర్ నమ్రత తన క్లయింట్ల నుంచి రూ.20 నుంచి రూ.30 లక్షలు వసూలు చేసి తప్పుడు రూపంలో మోసం చేస్తోందనీ తమ దర్యాపులో తేలిందని అన్నారు. ఈ కేసులో, అసలు బిడ్డ తల్లిదండ్రులు అసోం నివాసులని, హైదరాబాద్‌లో వారు నివసిస్తున్నారని వెల్లడించారు. విశాఖపట్నంలో డెలివరీకి డాక్టర్ నమ్రత ప్లాన్ చేశారని.. బిడ్డను తీసుకున్న తర్వాత వారికి స్వల్ప మొత్తాన్ని చెల్లించి, వారిని హైదరాబాద్‌కు పంపారని తెలిపారు. పిల్లలను అమ్మినందుకు, అసలు అరెస్టు చేశామని అన్నారు. ప్రస్తుతం సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ని సీజ్ చేశామని.. లైసెన్స్ లేకుండా చికిత్సలు చేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో భారీగా పరికరాలు లభ్యమయ్యా యనివాటిని సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. గతంలో మహారాణిపేటటౌన్ (విశాఖపట్నం), గోపాలపురం (హైదరాబాద్), కొత్తపేట (గుంటూరు)లలో పదికి పైగా కేసులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌పై నమోదయ్యాయని... వైద్య, ఆరోగ్య శాఖ గతంలో ఈ క్లినిక్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసినప్పటికీ, నిందితురాలు డాక్టర్ నమత్ర మరో సర్టిఫైడ్ డాక్టర్ డా. సూరి పేరును ఉపయోగించి నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కేసులో ముఖ్య నిందితులు ఎనిమిది మందిని అరెస్ట్ చేశామని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

# గోవా నుంచి అక్రమంగా మద్యం
## టోల్ ప్లాజా వద్ద గంజాయి సీజ్



**మునిపల్లి, జులై 27 :** గోవా నుంచి హైదరాబాద్ తరలిస్తున్న 6.5 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ వినారెడ్డి తెలిపారు. ఆదివారం మునిపల్లి మండల పరిధిలోని కంకోల్ గ్రామ శివారులో గల ముంబై జాతీయ రహదారిపై ఉన్న డెక్కన్ టోల్ ప్లాజా వద్ద ఉన్నతాధికారుల ఆదేశాల సంబంధిత ఎక్సైజ్ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ వినారెడ్డి మాట్లాడుతూ.. గోవా నుంచి హైదరాబాద్ వస్తున్న ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేయగా.. ఓ ట్రావెల్స్ బస్సులో అక్రమ మద్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. 6.5 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు. కంకోల్ టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేపట్టి వాహనాలు తనిఖీ చేసే క్రమంలో జహీరాబాద్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న బైకుపై ఇద్దరు వ్యక్తులు 1250 గ్రాముల ఎండు గంజాయి తరలిస్తున్నట్టు గుర్తించారు.గంజాయితోపాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. గంజాయి తరలిస్తున్న శ్రీధర్, జెహెర అనే ఇద్దరు వ్యక్తులు హైదరాబాద్ పట్టణంలోని మూసాపేట్ ప్రాంతానికి చెందిన వారిగా ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ అలీమ్, కానిస్టేబుల్స్ యాదయ్య, మల్కయ్య, కరీం, ప్రహ్లాద రెడ్డి, ఉమాలు ఉన్నారు.

# ట్రిపుల్ మర్డర్ షాక్ తల్లిదండ్రులు,
## సోదరిని గొడ్డలితో నరికి చంపిన వ్యక్తి



**లక్నో:** ఒక వ్యక్తి తన తల్లిదండ్రులు, సోదరిని గొడ్డలితో నరికి చంపాడు. భూ వివాదం కారణంగా ఈ హత్యలకు పాల్పడ్డాడు. ట్రిపుల్ మర్డర్ విషయం తెలుసుకుని స్థానికులు షాక్ అయ్యారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం దిలియా గ్రామంలో దారుణ హత్యలు జరిగాయి. భూ వివాదం కారణంగా ఒక వ్యక్తి తన తల్లిదండ్రులు, సోదరిని గొడ్డలితో నరికి చంపాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ముగ్గురి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రిపుల్ మర్డర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న నిందితుడ్ని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. మరోవైపు ట్రిపుల్ మర్డర్ సంఘటన స్థానికంగా కలకలం రేపింది.

# జన్ సురాజ్ ఓట్లు చీల్చే
## పార్టీ కానీ ట్విస్ట్ ఉంటుంది




**పాట్నా:** ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటంతో పార్టీల ప్రచార వేడి క్రమంగా పెరుగుతోంది. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్తగా పేరుతెచ్చుకుని కొద్దికాలం క్రితం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ప్రశాంత్ కిషోర్ తన రాజకీయ పార్టీ 'జన్ సురాజ్' )పై గట్టి అంచనాలే పెట్టుకున్నారు. తాజాగా ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ 'జన్ సురాజ్'ను 'ఓట్లను చీల్చే' పార్టీగా అభివర్ణించారు. కానీ ఇందులో ఒక ట్విస్ట్ కూడా ఉంటుందన్నారు.'జన్ సురాజ్ ఓట్లను చీల్చే పార్టీ. కానీ మేము చాలా ఓట్లు చీల్చుకుంటాం..అంతిమంగా ఎన్నికల్లో గెలుస్తాం' అని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. తమ పార్టీ రాష్ట్ర రాజకీయ డైనమిక్స్‌లో గణనీయంగా మార్పులు తీసుకువస్తుందని చెప్పారు. జన్ సురాజ్ ప్రభావంతో చిన్న పార్టీల వర్కర్లు, సపోర్ట్ బేస్ ఇప్పటికే తమ క్యాంపులోకి వచ్చేసిందని, చిన్న పార్టీలు ఉనికి కోల్పోయినందున వాటి గురించి ప్రజలు చర్చించుకోవడం మానేశారని అన్నారు. ప్రస్తుతం బీహార్‌లో రాజకీయ సంభాషణలన్నీ ఆర్జేడీ సారథ్యంలోని కూటమి, బీజేపీ-జేడీయూ కూటమి, జన్ సురాజ్ చుట్టూనే నడుస్తున్నాయని తెలిపారు.జేడీయూకు దెబ్బరెండో దెబ్బ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జేడీయూపై పడుతుందని, జేడీయూ కార్యకర్తలు, మద్దతుదారులు, ఓటర్లు పెద్ద సంఖ్యలో జన్ సురాజ్ వైపు మళ్లుతున్నారని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. జన్ సురాజ్ ఊపు ఇదేవిధంగా కొనసాగితే మూడో దెబ్బ బీజేపీపై పడుతుందని అన్నారు. రెండు రకాల బీజేపీ మద్దతుదారులు జన్‌సురాజ్ వైపు మొగ్గుచూపుతున్నారని, నాయకత్వంపైన, లోకల్ స్థాయిలో పనితీరుపై భ్రమలు తొలగిపోయిన వారు, పైస్థాయిలో మోదీ బాగా పనిచేస్తున్నప్పటికీ రాష్ట్ర స్థాయిలో వైవిధ్యం కోరుకుంటున్న వారు ఈ జాబితాలోకి వస్తారని చెప్పారు.ముస్లిం ఓటు బ్యాంకు సంప్రదాయంగా లాలూ ఆర్జేడీకి విధేయంగా ఉంటుందని, 30 ఏళ్లుగా ఇదే జరుగుతోందని, అయితే వారంతా ఇప్పుడు తమ వైపు మళ్లే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రశాంత్ కిషోర్ తీసుకువచ్చిన 'జన్ సురాజ్' ఉద్యమం రాష్ట్ర ప్రజలను ఆకర్షించిందనే చెప్పాలి. అయితే, ఇదంతా ఓట్లుగా మార్చుకోగలదా ఆనే ప్రశ్న కూడా ఉంది. ప్రశాంత్ కిషోర్ నిజాయితీ, అట్టడుగు స్థాయి నుంచి చేపడుతున్న ప్రచారం బీహార్ రాజకీయాలపై ఏమేరకు ప్రభావం చూపనుందనే చర్చ కూడా జరుగుతోంది

# విద్యుత్ తీగలు తెగిపడి రహదారి దిగ్బంధనం

● గంటపాటు వాహనాల స్తంభన. ● విద్యుత్ అధికారి నిర్లక్ష్యం. ● ఉన్నతాధికారులకు ఫిర్యాదు. ● స్పందించిన సిబ్బంది, పునరుద్ధరణ ● ఊపిరి పీల్చుకున్న వివాహన చోదకులు



**ఉరవకొండ జూలై 27: –** విద్యుత్ తీగలు తెగిపడి బూదగవి లో గంటపాటు రహదారి దిగ్బంధనం అయ్యింది. ప్రధాన రహదారిపై ఉన్న విద్యుత్ స్తంభం నేలకొరిగింది. దీంతో విద్యుత్ ప్రవాహ తీగలు బిటి రహదారిపై పడ్డాయి. వాహన చోదకులు గుర్తించి తమ వాహనాలు నిలిపివేశారు. ఒకటి తరువాత మరొకటి వాహనాలు నిలిచిపోయాయి. దీంతో గంటపాటు అంతరాయం ఏర్పడింది విద్యుత్ శాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. ఫలితం లేకపోయింది. వాహన చోదకులు వెంటనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించి తక్షణమే విద్యుత్ సరఫరా నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో వాహన చోదకులు ఊపిరి పీల్చుకున్నారు. ట్రాఫిక్ క్లియర్ చేశారు. అనంతరం సిబ్బంది విద్యుత్ తీగలను పునరుద్ధరించారు.

# క్రీడాకారులు జాతీయ పోటీల్లో పథకాలు సాధించాలి

● అండర్ - 15 విభాగంలో బ్రాంచ్ మెడల్ కైవసం చేసుకున్న రోహిత్ బాబు



**తిరుపతి జూలై 27 :-** బ్యాడ్మింటన్ క్రీడాకారులు జాతీయస్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం తెలిపారు. ఆదివారం తిరుపతి నగరంలోని శివ జ్యోతి నగర్ లో ఉన్న ద్రోణాచార్య బ్యాట్మెంటన్ అకాడమీ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. అండర్ 17 బాలికల డబుల్యు విభాగంలో జిల్లా స్థాయి పోటీలలో శాన్వి గోల్డ్ మెడల్ సాధించారు. అండర్ 15 బాలుర విభాగంలో రోహిత్ ప్రత్యర్థి క్రీడాకారుని చిత్తుచిత్తుగా ఓడించి బ్రాంచ్ మెడలను కైవసం చేసుకుని ప్రేక్షకుల మనలను పొందారు. గెలుపొందిన క్రీడాకారులను టిడిపి రాష్ట్ర బీసీ సెల్ సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం, టిడిపి సాంస్కృత విభాగం నాయకులు శంభోల హరినాథ్, విజయలక్ష్మి అభినందించారు. కోచ్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను జగన్నాథం చేతుల మీదుగా అందజేశారు.

# ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

● అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయులు గిరి కుమార్



**ఇబ్రహీంపట్నం, జూలై 27:-** జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్) సర్వసభ్య సమావేశం ఆదివారం కొండపల్లిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హఫీజ్ ఖాద్రీ అధ్యక్షతన జరిగింది. నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.నూతన కార్యవర్గ సభ్యులను ప్రెస్ క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ షేక్ బాషా ప్రతిపాదించగా క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

# పేద రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసా

● మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి



**నందికొట్కూరు జూలై 27:-**పేద రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసా ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి రూ. 1,04,508 లక్షల చెక్కునునందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి నగర్ కు చెందిన తక్షిత అనే బాలిక కు వైద్యం కోసం చిన్నారి తండ్రి అమలదిన్నె ప్రవీణ్ కు బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విన్నపం మేరకు ఆమె సిఫారసు చేసిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధితులను ఆదుకునేందుకు పేద రోగులకు భరోసా కల్పించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ విడుదల చేయడం అభినందనీయం అన్నారు.

# వ్యాసాపురం సర్పంచ్‌కు అరుదైన గౌరవం

● గల్లీ నుంచి ఢిల్లీ దాకా వ్యాసాపురం పేరు వ్యాప్తి

● సీతారాములు అంటే ప్రజలకు ప్రాణం. ప్రజలంటే సీతారాములకు ప్రాణం



**ఉరవకొండ జూలై 27 :-** ఉరవకొండ మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామానికి చెందిన కే సీతారాములకు అరుదైన గౌరవం లభించింది. ఆగస్టు 15వ తేదీన ఢిల్లీలోని ఎర్రకోట లో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరీ కావాలంటూ సర్పంచ్ సీతారాములుకు ఆహ్వాన కబురు వచ్చింది. దీంతో సర్పంచ్ సీతారాములు, వ్యాసాపురం గ్రామ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. తమ గ్రామం పేరు గల్లి నుంచి ఢిల్లీ దాకా ప్రాకిందని గ్రామస్తుల్లో సంబరాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, అతని సోదరులు పయ్యావుల శ్రీనివాసులు కు సర్పంచ్ సీతారాములు ముఖ్య శిష్యులు. దీర్ఘకాలంగా టీడీపీలో వారి నాయకత్వంలో నడిచారు. కాగా గ్రామాభివృద్ధికి ఆర్థిక మంత్రితో ఉన్న చలువ చొరవ కారణంగా నిధులు మంజూరు చేయించుకోవడంలో సీతారాములు చతురుడు. సర్పంచ్ సీతారాములు అంటే గ్రామ ప్రజలకు ప్రాణం. ప్రజలంటే సీతారాములకు అంతే ప్రాణం. వ్యాసాపురం గ్రామానికి అరుదైన గౌరవం, కీర్తి లభించడానికి కారకులైన ప్రజలకు, పయ్యావుల సోదరులకు తాను ఆజన్మాంతం రుణపడి ఉంటానని సీతారాములు తెలిపారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

● డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప జులై 27:-** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.**సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునుప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారుఅర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారుప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం




**నందికొట్కూరు జులై 27:-** జూనియర్ ఎన్టీఆర్ సేవాసమితి, శ్రీ లింగారెడ్డి హాస్పిటల్, డెంటల్ హరి ప్రసాద్, మరియు ఎం.ఎం. భాషల ఆధ్వర్యంలో ప్రాతకోట గ్రామంలో 27వ ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం విజయవంతంగా జరిగింది. డెంటల్ హరిప్రసాద్, పిట్టల శేషమ్మ, మరియు పిట్టల నాగశేషుల పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో 150 మందికి పైగా రోగులకు ఉచిత వైద్య సేవలు అందించారు.ఈ శిబిరంలో రోగులకు రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) వంటి సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కర్నూలులోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి వచ్చిన జనరల్ ఫిజిషియన్ డాక్టర్ సుష్మ, శ్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ రమేష్, మరియు పల్మనాలజిస్ట్‌లు రోగులకు వైద్య సేవలు అందించారు. గ్రామీణ వైద్యులు డాక్టర్ బి.వి. రమణ, డాక్టర్ వనజ, ఎం.ఎం. భాష, ఎండి కుమార్, మరియు ఇతర సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా అనేకమంది పేదలకు, అవసరమైన వారికి ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చాయి.

# శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శేర్లింగంపల్లి జూలై 27:-** శిల్పారామం మాదాపూర్ లో సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ గురువు కిరణ్మయి బోనాల ఆధ్వర్యం లో రెండవ రోజు "భారతీయ నృత్యన్వయ మహోత్సవ" ఏ ఫెస్టివల్ అఫ్ పరంపర లో సంచలన స్కూల్ అఫ్ డాన్స్ పద్మకల్యాణ్ శిష్య బృందం ప్రహల్లాద పట్టాభిషేక శబ్దం, వినరో భాగ్యము విష్ణు కథ అంశాలను ప్రదర్శించారు. వనశ్రీ జయరాం శిష్యుడు వసీం రాజా మహాదేవ శంభో, జగదోదరణ, దేవం దేవం భజే అంశాలను ప్రదర్శించి మెప్పించారు. రొయ్యురు శేషసాయి బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ ఫౌండర్ వనశ్రీ రావు సంగీత నాటక అకాడమీ విచ్చేసి కళాకారులను అభినందించారు.

# వెన్నహొబిలం భూములు రికార్డులు జిల్లా ఏసి పరిశీలన.

- ఆరోపణల్లో నిజాలు లేవు: ఆల్ఆర్ ఒకే



**ఉరవకొండ జులై 27: –** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నోబిలంశ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆలయ భూములు అన్యాక్రాంతం, కౌలు రైతులు గుత్తలు సరిగా చెల్లించలేదంటూ భక్తుల నుంచి పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. భూములకు సరిగా రికార్డులు లేవంటూ వచ్చిన ఆరోపణలపై దేవస్థాన జిల్లా అధికారులు స్పందించారు. అనంతపురం జిల్లా శ్ జిల్లా దేవదాయ శాఖ అధికారి సి. యన్. తిరుమల రెడ్డి , ఉరవకొండ డివిజన్ ఇన్స్పెక్టర్ కే. రాణి దేవస్థానానికి వచ్చి భూముల రికార్డులు పరిశీలించారు. అలాగే ఆమిద్యాల, మోపిడి, చిన్నముస్టూర్, పెద్దముస్టూరు, కోనాపురం గ్రామాలలోని కౌలు రైతులను స్వయంగా కలిసి వివరాలు సేకరించారు. దేవస్థానం పై వచ్చిన ఆరోపణల్లో నిజాలు లేవంటూ విచారణ అధికారులు కొట్టి పారేశారు.

# ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ

- రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ



**ఉరవకొండ జులై 27:-** రైతులు ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులకు ప్రభుత్వం తీపి కబురు తెలిపింది.ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ అమౌంట్ జమ చేయనున్నట్లు పేర్కొంది.ఆగస్టు రెండవ తేదీన అన్నదాత సుఖీభవ నిధులు జమ చేస్తామని అదే రోజున పిఎం కిసాన్ విడుదల కానున్న నేపథ్యంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండు కలిపి రూ. 7 వేలు రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.

# 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ 28వ తేదీ కార్యక్రమాలు

**కడప జులై 27:-** 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ జిల్లా పర్యటనలో భాగంగా ఈ నెల 28వ తేదీ సోమవారం ఆయన రోడ్డు మార్గాన కడప నుండి ఉదయం 9 గంటలకు బయలుదేరి 11 గంటలకు గండికోట చేరుకోనున్నారు. 11 గంటల నుండి 12 గంటల మధ్య వరకు గండికోట ఫోర్ట్, పెన్నా నది ప్రాంతాలను సందర్శించనున్నారు. అనంతరం తిరిగి రోడ్డు మార్గాన కడపకు చేరుకొని 3 గంటల నుండి 5 గంటల వరకు కలెక్టరేట్లో ఆకాంక్షిత జిల్లా అంశంపై జిల్లా కలెక్టర్,వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం ఆయన విజయవాడకు బయలుదేరి వెళ్లనున్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
సోమవారం,
28 జులై 2025



# ప్రపంచ చాంపియన్‌షిప్ లెజెండ్స్ లీగ్‌లో భారత్‌కు రెండో ఓటమి

ప్రపంచ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో ఇండియా ఛాంపియన్స్‌కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. ఆస్ట్రేలియా చాంపియన్స్-ఇండియా చాంపియన్స్ మధ్య శనివారం మ్యాచ్ జరిగింది. యువరాజ్ సింగ్ నేతృత్వంలోని జట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. శిఖర్ ధావన్ 91 పరుగులు చేశాడు. భారత్ విధించిన భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ఆరు వికెట్లు కోల్పోయి 19.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. కల్లమ్ ఫెర్గూసన్ (70) అద్భుత ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు దక్కింది. ఈ ఓటమితో పాయింట్ల పట్టికలో భారత్ ఆరో స్థానానికి చేరుకుంది. ఆస్ట్రేలియా జట్టు మూడో స్థానంలో ఉంది. మూడు మ్యాచుల్లో రెండు విజయాలు, ఒక డ్రాతో ఐదు పాయింట్లు ఉన్నాయి. భారత్ వరుసగా మూడు మ్యాచుల్లో ఓటమిపాలైంది. భారత్-పాక్ మ్యాచ్ రద్దు కావడంతో భారత్ ఖాతాలో ఒకే ఒక పాయింట్ ఉన్నది. పాక్‌తో మ్యాచ్‌ను రద్దు చేసుకున్న విసయం తెలిసిందే. ఇంతకుముందు మ్యాచ్‌లో సౌతాఫ్రికాపై ఓటమిపాలైంది. ఈ నెల 27న ఇంగ్లండ్‌తో, జూలై 29న వెస్టిండీస్‌తో భారత్ మ్యాచులు ఆడనున్నదిభారత్ ఇన్నింగ్స్ ఇలాఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత చాంపియన్స్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. ఉతప్ప, ధావన్ తొలి వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఉతప్ప 21 బంతుల్లో మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 37 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన అంబటి రాయుడు మరోసారి ఖాతా తెరవకుండానే అవుట్ అయ్యాడు. దక్షిణాఫ్రికాపై సైతం డకౌట్ అయిన విషయం తెలిసిందే. ఇక సురేశ్ రైనా 11 బంతుల్లో 11 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. కెప్టెన్ యువరాజ్ సింగ్ మూడు పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ధావన్, యూసుఫ్ పఠాన్ ఐదవ వికెట్‌కు 100 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ధావన్ 60 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 91 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. యూసుఫ్ పఠాన్ 23 బంతుల్లో





మూడు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 52 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఆస్ట్రేలియా తరఫున డేనియల్ క్రిస్టియన్ రెండు వికెట్లు పడగొట్టగా, కెప్టెన్ బ్రెట్ లీ, డార్సీ షార్ట్ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు.ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ ఇలా.204 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి దిగిన ఆస్ట్రేలియా జట్టుకు 65 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. షాన్ మార్ష్ 11 పరుగులు చేసి ఔటయ్యాడు. క్రిస్ లిన్ 10 బంతుల్లో ఒక ఫోర్, మూడు సిక్సర్లతో 25 పరుగులు చేశాడు. డార్సీ షార్ట్ 15 బంతుల్లో మూడు ఫోర్లతో 20 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. బెక్ డంక్ ఖాతా తెరువకుండానే అవుట్ అయ్యాడు. 5వ వికెట్‌కు ఫెర్గూసన్‌తో కలిసి క్రిస్టియన్ 90 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. క్రిస్టియన్ 28 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. బెన్ కటింగ్ ఆరు బంతుల్లో 15 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత ఫెర్గూసన్, రాబ్ క్వినీతో కలిసి ఆస్ట్రేలియా జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఫెర్గూసన్ 38 బంతుల్లో ఐదు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 70 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. క్వినీ ఎనిమిది బంతుల్లో 16 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. భారతదేశం తరఫున పియూష్ చావ్లా మూడు వికెట్లు పడగొట్టగా, హర్భజన్ సింగ్ రెండు వికెట్లు తీశాడు. వినయ్ కుమార్ ఒక వికెట్ దక్కింది.వెస్టిండిస్‌పై పాక్ విజయం మరో మ్యాచ్‌లో వెస్టిండిస్‌పై పాకిస్తాన్ విజయం సాధించింది. వెస్టిండీస్ ఛాంపియన్స్‌ను 49 పరుగుల తేడాతో ఓడించింది. ఇది ఆ జట్టుకు హ్యాట్రిక్ విజయం. ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా ఛాంపియన్స్‌ను ఓడించారు. పాకిస్తాన్ తదుపరి మ్యాచ్ జూలై 29న ఆస్ట్రేలియాతో జరగనుంది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 200 పరుగులు చేసింది. కమ్రాన్ అక్మల్ 62 బంతుల్లో 13 ఫోర్లు, ఐదు సిక్సర్ల సహాయంతో 113 పరుగులు చేశాడు. వెస్టిండీస్ జట్టు 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 151 పరుగులు మాత్రమే చేయగలిగింది. రమ్మాన్ రయీస్ మూడు వికెట్లు పడగొట్టగా.. సోహైల్ తన్వీర్, అమీర్ యామిన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఈ విజయంతో పాకిస్తాన్ నాలుగు మ్యాచ్‌లలో మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నది. నాలుగు మ్యాచుల్లో మూడు విజయాలు, ఒక డ్రాతో ఏడు పాయింట్లు ఉన్నది. ఇదిలా ఉండగా క్రిస్ గేల్ నేతృత్వంలోని వెస్టిండీస్ జట్టు నాలుగు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, రెండు ఓటములతో నాలుగో స్థానంలో ఉన్నది.

# ఐదోరోజు రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వస్తాడు

ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్టులో ఐదోరోజు రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వస్తాడని భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్ వెల్లడించాడు. తొలి ఇన్నింగ్స్‌లో క్రిస్ వోక్స్ వేసిన యార్కర్‌ను రివర్స్ స్వీప్ చేయడానికి ప్రయత్నించిన సమయంలో పంత్ పాదానికి గాయమైంది. బంతి లోపలి అంచుకు వెళ్లి షూ ముందు భాగంలో తాకింది. తీవ్రమైన నొప్పితో బాధపడ్డ పంత్ ఆ తర్వాత ఫిజియోను సంప్రదించాడు. చివరకు మైదానాన్ని వీడాడు. కుడి పాదం వాచి పోయి రక్తస్రావమైంది. స్కానింగ్‌లో ఫ్రాక్చర్ ఉన్నట్లు తేలింది. ఆరువారాలు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. అయితే, తొలి ఇన్నింగ్స్‌లో ఫ్రాక్చర్ ఉన్నా పంత్ బ్యాటింగ్‌కు వచ్చి హాఫ్ సెంచరీ చేశాడు. అయితే, బొనటవేలు గాయానికి చికిత్స తీసుకునే ముందు మ్యాచ్ ఫలితం వరకు వేచి ఉండాలని నిర్ణయించుకున్నట్లు సితాన్షు కొటక్ తెలిపాడు.ఇంగ్లండ్ విధించిన భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా సున్నా స్కోర్‌కే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. ఈ జోడీని బ్యాటింగ్ కోచ్ ప్రశంసించాడు. బ్యాటింగ్ చేసిన విధానం చాలా అద్భుతంగా ఉందని చెప్పుకొచ్చాడు. రాహుల్ సిరీస్ అంతటా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని తెలిపాడు. సునీల్ గవాస్కర్ (542 పరుగులు)



రికార్డు చేరువయ్యాడు. 1979లో ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో 500 కంటే ఎక్కువ (508) పరుగులు చేసిన రెండో ఆసియా ఓపెనర్‌గా రాహుల్ నిలిచాడు. బ్యాటింగ్ సమయంలో జో రూట్ వేసిన గుడ్‌లెన్త్ డెలివరీ మోకాలికి తగలడంతో రాహుల్ నొప్పితో తడబడ్డాడు. కానీ, ఫిజియోని అనుమతించలేదు. అది అంపైర్ నిర్ణయం కాదని.. ఆటగాడికి గాయమైనప్పుడు అంపైర్ ఫిజియోను ఆపలేదని.. కానీ రాహుల్ కోరుకోకపోవచ్చని సుధాన్షు పేర్కొన్నాడు.ఇదిలా ఉండగా.. నాలుగో టెస్ట్ నాలుగో రోజు టీమిండియా కష్టాల్లో ఉన్నది. రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు కోల్పోయిన కష్టాల్లో పడ్డ భారత్‌ను కేఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్ జోడీ ఆదుకుంది. అజేయంగా 174 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పారు. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 174 పరుగులు చేసింది. ఇంకా ఇంగ్లండ్ కంటే టీమిండియా 137 పరుగులు వెనుకబడి ఉన్నది. ఐదో రోజు ఈ జోడీ ఎంత వరకు నిలబడుతుందో వేచి చూడాల్సిందే. బ్యాట్స్‌మెన్ రాణిస్తేనే ఈ మ్యాచ్‌ను టీమిండియా డ్రా చేసే అవకాశం ఉంటుంది. గాయపడ్డ పంత్ సైతం ఉండడం జట్టుకు కలిసిరానున్నది.

# సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్

## భారత్, పాక్ పోరు 14న

**ఢిల్లీ**: క్రికెట్ అభిమానులు అత్యంత ఆసక్తిగా వేచిచూస్తున్న ఆసియా కప్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు ఈ టోర్నీని యూఏఈలో నిర్వహించన న్నట్టు ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు మోహ్సిన్ నఖ్వీ తన సోషల్ మీడియా పోస్ట్‌లో అధికారికంగా వెల్లడించారు. పురుషుల ఆసియా కప్ టీ20 టోర్నమెంట్ నుంచి వరకు యూఏఈ వేదికగా జరగనుంది. ఈ విషయాన్ని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) చైర్మన్ మొహిసిన్ నఖ్వీ శనివారం వెల్లడించాడు. ప్రధాన ప్రత్యర్థులు..పూర్తి షెడ్యూల్‌ను ఏసీసీ 'ఎక్స్' ఖాతాలో ప్రకటించారు. 17 వ ఎడిషన్‌గా జరుగబోయే ఈ టోర్నీలో భారత్ తమ తొలి పోరును సెప్టెంబర్ 10న యూఏఈతో జరిగే మ్యాచ్‌తో టైటిల్ వేటను ఆరంభించనుంది. 14న భారత్, పాక్ తలపడనున్నాయి. 8 దేశాలు పాల్గొనబో యే ఈ టోర్నీని టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించగా గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్, యూఏఈ, ఒమన్ ఉన్నాయి. గ్రూప్-బీలో బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గానిస్థాన్, హా ంకాంగ్ ఉన్నాయి. సెప్టెంబర్ 9 నుంచి 19 దాకా గ్రూప్ దశ మ్యాచ్‌లను నిర్వహించనుండగా 20 నుంచి సూప ర్ -4 స్టేజ్ మొదల




వుతుం ది. సెప్టెంబరు 10న యూఏఈతో జరిగే మ్యాచ్‌తో టోర్నీని టీమిండియా ఆరంభిస్తుంది. 19న ఒమన్‌తో తలపడుతుంది. భారత్ మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో జరిగే అవకాశముంది. 28వ తారీఖున ఫైనల్ జరుగుతుం ది. భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉం డటంతో ఈ టోర్నీలో దాయాదులు మూడు సార్లు (ఇరుజట్లు ఫైనల్ చేరకుంటే రెండుసార్లు) ఢీకొనే అవకాశముంది.

# కనకమహా 'లక్ష'

బ్రహ్మాండం బద్దలై.. భూమి పుట్టినప్పుడు పుట్టింది. నాగరికతల్లో మెరిసింది. రాజులు, రాజ్యాల్లో మురిసింది. ఆంగ్లేయుల్ని ఆకట్టుకుంది. ఆధునికులకు ఆభరణంలా మారింది. ఆ దేశం ఈ దేశం అనేం లేదు.. ప్రపంచమంతా మెచ్చింది. ఎప్పటికప్పుడు తనకు తాను విలువను పెంచుకుంటూ.. దూసుకెళుతున్న ఆ లోహం.. 'బంగారం'. ప్రతి ఇంట్లో కనకమహా లక్ష్మిలా 'లక్ష'ణంగా వెలిగిపోతున్న పుత్తడి లక్ష రూపాయల (తులం) మైలురాయిని దాటేసిందిప్పుడు.. బంగారం ఎంత ఖరీదైనదో.. దాని పుట్టుపూర్వోత్తరాలు అంతే విలువైనవి.. ఆసక్తికరమైనవి...కాలానికి స్వర్ణయుగం.. ఐశ్వర్యానికి కనకమహాలక్ష్మి.. కూతురైతే బంగారుతల్లి అని ముచ్చటగా పిలుచుకుంటాం. మొదలైనప్పటి నుంచీ వన్నెతగ్గని లోహం ఏదైనా ఉందంటే అది పుత్తడే!. అందుకే 'బంగా రం బంగారమే' అనే రాచమకుట కిరీటం ధరించింది. తరాలు మారినా దాని ధగధగలు తగ్గడం లేదు. బంగారాన్ని వాణిజ్య కోణంలో విశ్లేషిస్తే.. ధరల పెరుగుదలకు సవాలక్ష కారణాలు కనిపిస్తాయి. కరోనా మహమ్మారి, రష్యా- ఉక్రెయిన్, పశ్చిమాసియ ాలో యుద్ధా లు భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత లను పెంచాయి. ముందుచూపుతో పలు దేశాల కేంద్ర బ్యాంకులు అప్రమత్తమయ్యాయి. భండా గారాలను బంగారంతో నింపుకొన్నాయి. మరో పక్క అమెరికా రిజర్వ్ బ్యాంకు వడ్డీ రేట్లను మూడుసార్లు తగ్గించింది. డాలర్ బలపడి, రూపాయి బలహీనమైంది. 'సుంకాల రాయుడు ట్రంప్' వివాదాస్పద వ్యాఖ్యలు, చర్యలు సైతం ప్రపంచ వాణిజ్యాన్ని ఇరకాటంలో పడేశాయి. ఇలాంటి అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి



'అపరంజి' ధరల పెరుగుదలకు ఆజ్యం పోసినట్లయ్యింది. ఇంకేముంది? అసలే బంగారం.. ఆపై నిత్య డిమాండ్.. తులం రూ. లక్ష మైలురాయి దాటేసింది.పడినా.. లేచినా.బంగారు ధరల చరిత్రలోకెళితే.. 1980లో తులం రూ.1300.. మరో పదేళ్లకు రూ.3,200, ఆ తర్వాత 2002లో ఐదు వేలకు చేరింది. అమెరికాలో 2007 నాటి సబ్‌ప్రైమ్ సంక్షోభం ఆర్థిక మాంద్యానికి దారితీసింది. ప్రపంచ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. భారత్‌లో సెన్సెక్స్ అంతకంతకు దిగజారింది. 2008-09లో 38 శాతం స్టాక్‌మార్కెట్ పడింది. పసిడి మాత్రం హఠాత్తుగా24 శాతం పెరిగింది. 2010 దీపావళి వెలుగుల్లో మెరుస్తూ.. రూ.20 వేల మైలురాయిని దాటింది. కొన్నేళ్లకు బంగారం రేటు మళ్లీ పడుతూ వచ్చింది. 2013-15 మధ్య తులం రూ.30 వేల నుంచి ఏకంగా రూ.26 వేలకు వచ్చేసింది. మళ్లీ పుంజుకుంది. 2020లో రూ.40 వేలకు వెళ్లింది. గత పదేళ్లలో సగటున ఏడాదికి రూ.7 వేలు పెరిగిందీ పుత్తడి. ఇంత సంక్షోభంలోనూ సగటు వార్షిక రాబడి గత ఏడాది కాలంలో 35 శాతం, మూడేళ్ల కాలంలో 22 శాతం, ఐదేళ్లలో 18 శాతం, పదేళ్లలో 12 శాతం వృద్ధిని నమోదు చేసింది. అదే సమయంలో స్టాక్ మార్కెట్ ఏడాదిలో 25, మూడేళ్లలో 12, ఐదేళ్లలో 16, పదేళ్లలో 12 శాతం రాబడి ఇచ్చింది. అత్యవసర- ఆకస్మిక పరిస్థితుల్లో స్టాక్ మార్కెట్- స్వర్ణం రేటు రేచుక్క-పగటిచుక్కల్లా వ్యతిరేక దిశల్లో కదులుతాయి. కాలం కలవరపెట్టకపోతే కవలపిల్లల్లా కూడబలుక్కుని ముందుకెళతాయి.

# వచ్చే వారం జూలై 28 నుంచి రానున్న ఐపీఓలు కాసుల వర్షం

దేశీయ స్టాక్ మార్కెట్లో మళ్లీ ఐపీఓల వీక్ రానే వచ్చేసింది. ఈసారి జూలై 28 నుంచి ప్రారంభమయ్యే వారంలో ఏకంగా 14 కొత్త రాబోతున్నాయి. వీటిలో 5 మెయిన్‌బోర్డ్ విభాగం నుంచి వస్తున్నాయి. దీంతో పాటు, ఇప్పటికే మొదలైన 5 లలో కూడా మనీ పెట్టు బడి పెట్టవచ్చు. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.వచ్చే వారం రానున్న కొత్త ఉమియా మొబైల్ రూ. 24.88 కోట్ల ఇష్యూ జూలై 28న ప్రారంభమై, జూలై 30న ముగుస్తుంది. ఇందులో, షేరుకు రూ. 66 ధరతో 2000 షేర్లలో డబ్బు పెట్టుబడి పెట్టవచ్చు. జూలై 31న షేర్ల కేటాయింపు ఖరారు చేయబడుతుంది. షేర్లను ఆగస్టు 4న లిస్ట్ చేయనున్నారు.రెపోనో ఇది కూడా జూలై 28న ప్రారంభమై, జూలై 30న ముగుస్తుంది. ఈ కంపెనీ రూ.26.68 కోట్లు సేకరించాలనుకుంటోంది. బిడ్డింగ్ ధర బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.91-96. లాట్ సైజు 1200 షేర్లు.ముగిసిన తర్వాత జూలై 31న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 4న షేర్లు లో జాబితా చేయబడతా యి.కేటెక్స్ ఫాబ్రిక్స్రూ. 69.81 కోట్ల ఇష్యూ సైజు జూలై 29న ప్రారంభమవుతుంది. జూలై 31 వరకు ఒక్కో షేరుకు రూ. 171-180 ధరల బ్యాండ్‌తో 800 షేర్ల లాట్‌లలో బిడ్‌లు వేయవచ్చు. ఆగస్టు 1న




షేర్ల కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 5న లో షేర్లు తొలిసారిగా ప్రారంభమవుతాయి.ఆదిత్య ఇన్ఫో టెక్ మెయిన్‌బోర్డ్ విభాగంలో రూ. 1300 కోట్ల ఇష్యూ జూలై 29న ప్రారంభమవుతుంది. దీని బిడ్డింగ్ ధర ఒక్కో షేరుకు రూ. 640-675. లాట్ సైజు 22 షేర్లు. జూలై 31న ముగిసిన తర్వాత, ఆగస్టు 1న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 5న షేర్లు లిస్ట్ కానున్నాయి.లక్ష్మీ ఇండియా ఫైనాన్: ఇది కూడా మెయిన్‌బోర్డ్ సెగ్మెంట్ ఇష్యూ. జూలై 29న ప్రారంభమవుతుంది. ధరల బ్యాండ్ ఒక్కో షేరుకు రూ. 150-158. లాట్ సైజు 94 షేర్లు. ఈ కంపెనీ రూ. 254.26 కోట్లు సేకరించాలనుకుంటోంది. ఈ ఇష్యూ జూలై 31న ముగుస్తుంది. ఆ తర్వాత ఆగస్టు 1న కేటాయింపు ఖరారు చేయబడు తుంది. ఆగస్టు 5న షేర్లు లో లిస్ట్ కానున్నాయి. మెయిన్ బోర్డ్ విభాగంలో రూ. 4011.60 కోట్ల మెగా ఇష్యూ జూలై 30న ప్రారంభమవుతుంది. ఆగస్టు 1 వరకు డబ్బు ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. ఆగస్టు 4న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. షేర్లు ఆగస్టు 6న లో ప్రారంభమవుతాయి. ధరల బ్యాండ్ ఒక్కో షేరుకు రూ. 760-800. లాట్ సైజు 18 షేర్లు.టాక్యోన్ నెట్‌వర్క్స్ ఈ కంపెనీ రూ.20.48 కోట్ల నిధులను సేకరించాలని యోచిస్తోంది. ఈ ఇష్యూ జూలై 30న ప్రారంభమవుతుంది. ఒక్కో షేరుకు రూ.51-54 ధరకు బిడ్‌లు వేయవచ్చు. లాట్ సైజు 2000 షేర్లు. ఆగస్టు 1న ముగుస్తుంది. ఆ తర్వాత కేటాయింపు ఆగస్టు 4న ఖరారు చేయబడుతుంది. షేర్లు ఆగస్టు 6న లో లిస్ట్ చేయబడతాయి.

# బిజినెస్ క్రెడిట్ కార్డుల ఉపయోగాలు

బ్యాంకులు వివిధ రకాల క్రెడిట్ కార్డులు ఇస్తుంటాయి. అయితే, వీటిలో బిజినెస్ క్రెడిట్ కార్డుల పాత్ర చాలా ఎక్కువ. వ్యాపార ఖర్చులను నిర్వహించడానికి, రివార్డులు సంపాది ంచడానికి, క్యాష్ ఫ్లోను మెరుగుపరచడానికి, వ్యాపార సంబంధిత ప్రయోజనాలను పొంద డానికి బిజినెస్ క్రెడిట్ కార్డులు సహాయ పడతాయి. ఈ కార్డులు స్టార్టప్‌లు, చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, స్వయం ఉపాధి వ్యక్తులు, ఇంకా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉంటాయి. ఈ ఏడాది మరిన్ని సదుపాయాలతో బిజినెస్ క్రెడిట్ కార్డులను ఆయా బ్యాంకులు సరికొత్త కార్డ్స్ ప్రవేశపెడుతున్నాయి.బిజినెస్ క్రెడిట్ కార్డుల ఉపయోగాలుఎక్స్‌పెన్స్ ట్రాకింగ్ :ఈ సౌలభ్యం వ్యాపార ఖర్చులను వ్యక్తిగత ఖర్చుల




నుండి వేరు చేస్తుంది. టాక్స్ ఫైలింగ్, ఆడిట్‌ను సులభతరం చేస్తుంది.ఆన్‌లైన్ ఎక్స్‌పెన్స్ మేనేజ్‌మెంట్ టూల్స్ :ఉదాహరణకు ద్వారా రియల్-టైం ట్రాకింగ్ అండ్ రిపోర్టింగ్ సౌలభ్యం ఉంటుంది. దీంతోపాటు, బిల్ చెల్లిం పులు, వెండర్ చెల్లింపు లను ట్రాక్ చేయడానికి సహాయ పడుతుంది.క్యాష్ ఫ్లో మేనేజ్‌మె ంట్ :20-55 రోజుల వడ్డీ రహిత క్రెడిట్ పీరియడ్, తక్షణ నగదు ఖర్చు లేకుండా వ్యాపార ఖర్చులను నిర్వహించే ల్లింపులపై 55 రోజుల వడ్డీ రహిత క్రెడిట్‌ను అందిస్తుంది. అంతేకాకు ండాఆప్షన్లు ఉపయోగించుకుని పెద్ద మొత్తంల ోని ట్రాన్సాక్షన్స్ కన్వర్ట్ చేసుకునే వీలుంటుంది.

# రోజుకు 2 రూపాయలే రూ.10 లక్షల బీమా బెస్ట్ ఇన్ఫర్మేషన్


మీకు పోస్టాఫీసు (లో ఖాతా ఉంటే మీకు ఇది ఉపయోగకరమైన వార్త. ఇక్కడ మీరు బ్యాంకిం గ్ సేవలే కాకుండా రూ.10 లక్షల వరకు ప్రమాద బీమాను కూడా పొందవచ్చు. అది కూడా చాలా తక్కువ వాయిదాలలో ఈ సౌకరా ్యన్ని ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ టాటా ఇన్సూరెన్స్ టాటా హకారంతో ప్రారంభించింది. దీనిని టాటా ఏఐజీ గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ అని పిలుస్తారు. ఈ పథకాన్ని ముఖ్యంగా సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకుని ప్రారంభించారు. తద్వారా వారు చాలా తక్కువ ప్రీమియం చెల్లించిన తరా ్వత భద్రతా రక్షణ పొందవచ్చు.ఈ బీమా పథకం ప్రత్యేక లక్షణాలు:బీమా కవర్: ఇండియా పోస్ట్ పేమెంట్స్ రూ.5, రూ.10 లక్షల వరకు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ వార్షిక ప్రీమియం: రూ.339, రూ.699వ యోపరిమితి: 18 నుండి 65 సంవత్స రాలుఎవరికి లభిస్తుంది: ఏదైనా




ఖాతాదారు డుపాలసీయాక్సిడెంట్ ఇన్సూరెం వ్యవధి: 1 సంవ త్సరంకవర్: ప్రమాదవశాత్తు మరణం, శాశ్వత వైకల్యం, ఎముకలు విరగడం, కాలిన గాయాలు, మరెన్నో

# తల్లిదండ్రులు, గర్ల్‌ఫ్రెండ్‌తో విలువైన సమయాన్ని గడుపుతున్నా


రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ జులై 31న కింగ్‌డమ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం తప్పక విజయం సాధిస్తుందనే కాన్ఫిడెంట్‌తో ఉన్నాడు. అయితే రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్ స్పీడ్ పెంచారు. విజయ్ దేవరకొండ కూడా పలు ఇంటర్వ్యూలలో పాల్గొంటూ తన సినిమా విషయాలతో పాటు వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఒక రిలేషన్‌షిప్‌లో ఉన్నానని స్పష్టం చేసి అందరికి షాక్ ఇచ్చారు. గతంలో వ్యక్తిగత జీవితం గురించి ఎప్పుడు స్పందించని విజయ్, ఈసారి మాత్రం తల్లిదండ్రులు, గర్ల్‌ఫ్రెండ్‌తో కలిసి విలువైన సమయం గడుపుతున్నానని తెలిపారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.విజయ్ ప్రస్తావించిన గర్ల్‌ఫ్రెండ్ ఎవరో చెప్పకపోయినా, నెటిజన్స్, ఫ్యాన్స్ మాత్రం ఆమె రష్మిక మందన్నే అని అనుకుంటున్నారు. గతంలో ఎన్నోసార్లు వారిద్దరి మధ్య రిలేషన్‌షిప్ ఉందని వార్తలు వచ్చాయి. అయితే, వీరిద్దరూ ఎప్పుడూ దాన్ని అంగీకరించలేదు. ఇటీవల వారు ఒకే కారులో వెళ్లడం, వార్షిక వేడుకల్లో కలిసి కనిపించడంతో, ఈ వార్తలకు బలం చేకూరినట్టు అయింది. ఇటీవల ఇంటర్వ్యూలో విజయ్ మాట్లాడుతూ, “35 ఏళ్ల వయసులో నేను జీవితం గురించి స్పష్టంగా ఆలోచిస్తున్నా” అని చెప్పుకొచ్చాడు.



దీంతో పెళ్లి గురించి ఆయన మైండ్ సెట్టైపోయినట్టు అర్థం చేసుకుంటున్నారు అభిమానులు. అయితే ఇప్పుడు పెళ్లికి “విజయ్ సిద్ధంగా ఉన్నాడు, మరి రష్మికేనా డిలే చేస్తుందా?” అనే చర్చ మొదలైంది.
ఇక రష్మిక మందన్న విషయానికొస్తే, ప్రస్తుతం ఆమె పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉంది. భారీ లైన్‌అప్ ఉంది . తెలుగులో, హిందీలో, తమిళం లో వరుసగా ప్రాజెక్టులు చేస్తుంది. ఇటీవలే ఒక బిజినెస్ స్టార్ట్ చేసిన ఆమె, అదే పనిలో బిజీగా ఉంది. దీంతో ఇప్పట్లో పెళ్లికి ఓకే చెప్పే పరిస్థితి లేదు అన్న అభిప్రాయం నెటిజన్లు వ్యక్తం చేస్తున్నారు. ఈ జంటను తెరపైనే కాకుండా నిజ జీవితంలో కూడా కలిసి చూడాలనుకునే ఫ్యాన్స్ మాత్రం “వెయిటింగ్ మోడ్” లోనే ఉన్నారు.మరి ఈ జంట ఆ శుభవార్త ఎప్పుడు చెబుతుందా అని ఆసక్తిగా గమనిస్తున్నారు.

# కొడుకు పుడితే అలా కూతురు ఐతే ఇలా

తండేల్’ సినిమాతో తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చాడు హీరో నాగచైతన్య . ఇప్పుడీ జోష్‌తోనే.. ‘విరూపాక్ష’ ఫేమ్ కార్తీక్ దండుతో ఓ మిథికల్ థ్రిల్లర్ మూవీలో నటిస్తున్నాడు. ఈసారి కూడా అదే ఫామ్‌ను కొనసాగిస్తూ... మరో హిట్ కొట్టాలని ప్రయత్నిస్తున్న ‘చై’ తాజాగా తన వ్యక్తిగత విషయాల గురించి ఇలా చెప్పుకొచ్చాడు...షూటింగుల్లో బిజీ వల్ల నేను, శోభిత కలిసి సమయం గడపడానికి అంతగా వీలుపడదు. క్వాలిటీ టైమ్ స్పెండ్ చేయడానికి, అనుబంధం పెంచుకోవడం కోసం మేమిద్దరం కొన్ని రూల్స్ పాటిస్తాం. హైదరాబాద్‌లో ఉంటే తప్పకుండా ఉదయం, రాత్రి సమయాల్లో కలిసే భోజనం చేయాలని నిర్ణయించుకున్నాం. సినిమాలు చూడడం, నైట్ షికారుకు వెళ్లడం, నచ్చిన ఫుడ్ ఆర్డర్ చేసుకోవడం, లేదా వండుకోవడం... ఇలా ఆ క్షణాలను ప్రత్యేకంగా, మధురజ్ఞాపకంగా మార్చుకుంటాం. తనకు పుస్తకాలు చదవడం అంటే ఇష్టం. నాకు రేసింగ్‌పై ఆసక్తి. ఇద్దరం కలిసి హాలిడే ప్లాన్స్ వేస్తాం. ఇటీవల తనకు రేస్‌ట్రాక్‌పై డ్రైవింగ్ నేర్పించా. ఎంతో సంతోషించింది షోయు’ గురించి ఎన్టీఆర్ నోట.నేను కొన్నేళ్ల క్రితం ‘షోయు’ పేరుతో ఒక రెస్టారెంట్ ప్రారంభించా. ‘షోయు’ అంటే జపనీస్ బాషలో ‘సోయా సాస్’ అని అర్థం. ప్రీమియం క్లౌడ్ కిచెన్ పెట్టాలని లాక్‌డౌన్‌లో ఆలోచన వచ్చింది. అలా పుట్టిందే ఇది. ‘దేవర’ ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల జపాన్‌కు వెళ్లిన ఎన్టీఆర్... మా రెస్టారెంట్ గురించి మాట్లాడారు. ‘హైదరాబాద్‌లోని ‘షోయు’లో జపనీస్ ఫుడ్ దొరుకుతుందని, జపనీస్ ఫేమస్ ఫుడ్ సుషీ చాలా బాగుంటు ద’ని ఆయన చెప్పారు. ఆ వీడియో చూసి నాకు ఆనందంగా అనిపించిందివాళ్లంటే ఇష్టంనిజ జీవితంలో కొంతమంది వ్యక్తులను హీరోలుగా చూస్తుంటాం. అలా నా కుటుంబం కాకుండా రతన్ టాటా అంటే నాకెంతో గౌరవం. ఆయన్ని ఒక స్ఫూర్తిప్రదాతగా భావిస్తా. ఎలాన్‌మస్క్ జీవిత ప్రయాణం నన్ను ఆశ్చర్యపరుస్తు ంటుంది. హాలీవుడ్ స్టార్ డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలాన్ అంటే కూడా అభిమానమే. తెలుగు చిత్ర పరిశ్రమకు వచ్చేసరికి ప్రముఖ దర్శకుడు రాజమౌళి అంటే నాకెంతో అభిమానం. కాసేపు... నాదైన ప్రపంచంలో...నేను చిన్నప ్పుడు చెన్నైలో పెరిగాను. మా ఇంటికి దగ్గర్లో ‘శ్రీపెరంబుదూర్ రేస్ ట్రాక్’ ఉండేది. దాంతో వీకెండ్స్ రాగానే స్నేహితులతో కలిసి అక్కడకు వెళ్లడం, కారు



రేసులు చూడడం అలవాటైంది. అలా కొద్ది కాలానికి తెలియకుండానే వాటిపై ఆసక్తి ఏర్పడింది. ఇప్పటికీ స్నేహితులతో కలిసి సరదాగా ట్రాక్ రేసులకు వెళ్తుంటా. నాకు రేసింగ్ అంటే మహా ఇష్టం. అదొక థెరపీలా పనిచేస్తుంది. ట్రాక్ మీద కారు నడుపుతున్నంత సేపు నా మైండ్‌లోకి ఎలాంటి ఆలోచనలు రావు. పూర్తిగా బయట ప్రపంచాన్ని మర్చి పోయి... ఆ కాసేపు నాదైన ప్రపంచంలో విహరిస్తుంటా.ఆ క్షణాలను ఆస్వాదించాల నుంది...పెద్ద కోరికలంటూ ఏమీ లేవు. నాకు 50 ఏళ్ల వయసు వచ్చేసరికి భార్యాపిల్లలతో సంతోషంగా ఉండాలని అనుకుంటున్నా. మాకు ఒకరో, ఇద్దరో పిల్లలుండాలి. నాకు కొడుకు పుడితే గనుక.. వాడిని రేస్ ట్రాక్‌కు తీసుకెళ్తా. అదే కూతురు పుడితే.. తన అభిరుచులను ప్రోత్సహిస్తా. నాకు పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని ఉంది. చిన్నప్పుడు నేను ఎంజాయ్ చేసిన మధుర క్షణాలను.. మళ్లీ వాళ్లతో కలిసి ఆస్వాదించాలనుంది.

# మళ్లీ మెగాఫోన్ పడుతున్న పోసాని కృష్ణమురళి


తెలుగు చలనచిత్ర పరిశ్రమలో రచయితగా, నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా తనదైన ముద్ర వేసిన పోసాని కృష్ణమురళి చాలా రోజుల తర్వాత మరోసారి దర్శకుడిగా మెగాఫోన్ పట్టుకోబోతున్నారు. గతంలో ‘ఆపరేషన్ దుర్యోధన’ శ్రావణమాసం, రాజవారి చేపల చెరువు, వంటి శక్తివంతమైన చిత్రాలకి దర్శకత్వం వహించి విమర్శకుల ప్రశంసలు అందుకున్న పోసాని, ఇప్పుడు తన కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, పోసాని కృష్ణమురళి దర్శకత్వం వహించబోయే ఈ కొత్త చిత్రానికి ‘అరుణారెడ్డి’ లేదా ‘ఆపరేషన్ అరుణారెడ్డి’ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పోసాని గతంలో దర్శకత్వం వహించిన చిత్రాలు వాణిజ్యపరంగా విజయాలు సాధించడమే కాకుండా, విమర్శకుల నుంచి కూడా మంచి ఆదరణ పొందాయి. ముఖ్యంగా, 2007లో విడుదలైన ‘ఆపరేషన్ దుర్యోధన’ సినిమా రాజకీయ నేపథ్యంలో సామాజిక సమస్యలను చర్చించి, ప్రేక్షకులతో పాటు విమర్శకులను కూడా ఆలోచింపజేసింది.



పోసాని కొత్త ప్రాజెక్ట్‌పై పరిశ్రమలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా ‘ఒసేయ్ రాములమ్మ’ తరహాలోనే ఉంటుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ చిత్రంలో పోసాని విజయాలు సాధించడమే కృష్ణమురళి హీరోగా, విలన్‌గా ద్విపాత్రాభినయం చేయనున్నారని తెలుస్తోంది. పోసాని మార్క్, సామాజిక సమస్యలతో కూడిన శక్తివంతమైన కథాంశంతో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని టాక్. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.

# అందాలను ఈ రేంజ్ లో ఆరబోస్తున్నా పట్టించుకోరేంటయ్యా

ఇండస్ట్రీలో ఎదగాలంటే అందం, అభినయం మాత్రమే కాదు లక్ కూడా ఉండాలి. అలా లక్ లేకపోవడం వలన టాలెంట్ ఉన్నా కూడా పైకి రాలేకపోతున్నవారు చాలామంది ఉన్నారు. స్టార్ హీరోల సినిమాల్లో నటించినా.. మొదటి సినిమా హిట్ తరువాత మరో హిట్ అందుకోలేకపోతున్న హీరోయిన్స్ కుప్పలుతెప్పలుగా ఉన్నారు. అలా అని వారందరూ ప్రేక్షకులకు దూరంగా ఉన్నారు అంటే పొరపాటే. నిత్యం సోషల్ మీడియాలో అందాలను ఆరబోస్తూ మేము దేనికైనా సిద్దమే అని చెప్పుకొస్తున్నారు.ఇక అవకాశాల కోసం అందాలను ఆరబోస్తూ దేనికైనా సిద్ధం అనే నటీమణుల్లో దేవియాని శర్మ కూడా చేరింది. సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్ లో ఎంతో పద్దతిగా.. లాయర్ గా కనిపించినా.. సైతాన్ సినిమాలో రక్తం కళ్లచూసి. జనాలను భయపెట్టినా దేవియానిలోని నటన మాత్రమే బయటకు కనిపిస్తుంది. టాలెంట్ ఉన్నా కూడా అవకాశాలు లేక మగ్గిపోతున్న నటీమణుల్లో దేవియాని కూడా ఉంది. ఒక్క ఛాన్స్.. ఒకే ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి. చెడుగుడు ఆడేసుకుంటాను అని



శపథం కూడా చేసేస్తుందిఅవకాశాలు ఇంట్లో కూర్చుంటే రావు కదా. అందుకే తానేంటో.. తానేం చేయగలదో.. ఎలాంటి పాత్రలకు అయినా ఓకే చెప్పగలదో లేదో అనేది ఆమె సోషల్ మీడియా దేనికైనా సిద్ధం అనే నటీమణుల్లో చూస్తేనే తెలిసేలా దేవియాని ఫోటోషూట్స్ తో అదరగొట్టేస్తుంది. చీరకట్టు నుంచి బికినీ వరకు.. మోడ్రన్ పాత్ర నుంచి అమ్మ పాత్ర వరకు ఎలాంటి పాత్రకు అయినా తాను సెట్ అవుతాను అని చెప్పుకొస్తుంది. నిత్యం హాట్ హాట్ ఫోటోషూట్స్ తో కుర్రకారుకు కునుకే లేకుండా చేస్తుంది.

# మళ్లీ అదే పని చైను వదలవా సామ్

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో డేటింగ్ లో ఉందని వార్తలు వినిపిస్తున్న విషయం తెల్సిందే. ఈ మధ్య సామ్ ఎక్కువగా రాజ్ తోనే కనిపిస్తుంది. ఇంకోపక్క రాజ్ భార్య.. కర్మ, నమ్మకం అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వస్తుంది. అందుతున్నా సమాచారం ప్రకారం.. రాజ్ తన భార్యకు విడాకులు ఇవ్వనున్నాడని ,అవి వచ్చే వరకు వారు విడిగానే ఉంటున్నారని తెలుస్తోంది. అంతేకాకుండా సమంత – రాజ్ ప్రస్తుతం కలిసే ఉంటున్నారని బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది.ఇక నాగ చైతన్యతో విడాకుల అనంతరం సామ్ బాగా కుంగిపోయి ఒదన్న విషయం అందరికీ తెల్సిందే. సామ్ తో ఉన్న బంధాలను, జ్ఞాపకాలను మొత్తం చెరిపేసి చై.. ఈ ఏడాదే నటి శోభితను పెళ్ళాడి కొత్త జీవితాన్ని మొదలుపెట్టాడు. ఇక ఇప్పుడు సామ్ వంతు. మరికొన్ని రోజుల్లో వీరిద్దరి ప్రేమ ప్రయాణాన్ని అధికారికం చేయనున్నారని టాక్ నడుస్తోంది.ఇక ఇదంతా పక్కన పెడితే.. సోషల్ మీడియాలో సామ్ ఎలా హైలైట్ అవ్వాలో ఆమెకు తెలుసు. ముఖ్యంగా అభిమానుల అటెన్షన్ ను ఎలా గ్రాబ్ చేయాలో సామ్ కు తెలిసినంతగా ఎవరికి తెలియదు. ఆమె ఒక ఫోటో పెడితే ట్రెండ్.. కొన్నిరోజులు ఫోటోలు పెట్టకపోయినా ట్రెండ్ నే. ఒకసారి టాటూతో పెడితే ట్రెండ్.. టాటూ చెరిపేసి పెడితే మరింత ట్రెండ్. అలా గత కొంతకాలంగా సామ్ ఈ టాటూల ఆట ఆడుతూనే ఉంది. చేతిలో సినిమాలు కూడా లేవు కాబట్టి ఇప్పుడప్పుడే అమ్మడు బయట కనిపించదు. అంతగా ఫాలోయింగ్ రాదు. అందుకే ఈ చిన్నది ఈ గేమ్ మొదలుపెట్టినట్లు



తెలుస్తోంది.మొన్నటికి మొన్న ఒళ్ళంతా కనిపించేలా రెడ్ కలర్ డ్రెస్ లో అందాలను ఆరబోస్తూ ఒక వీడియో పెట్టింది. అందులో అమ్మడు మెడ వెనుక భాగంలో ఉన్న టాటూ కనిపించలేదు. ఇంకేముంది.. నాగ చైతన్య జ్ఞాపకాలను చెరిపేసింది. రాజ్ తో రిలేషన్ లో ఉంది కాబట్టి చెరిపేసిందని చర్చలు మొదలుపెట్టడంతో ఆ వారమంతా సామ్ నే ట్రెండింగ్ లో ఉంది. ఆ తరువాత వెకేషన్స్ తో బిజీగా మారింది. రాజ్ నిడిమోరుతో కలిసి కెమెరా కంటికి చిక్కడం, అతడితో కలిసి దిగిన ఫోటోలను షేర్ చేయడంతో మరోసారి సామ్.. సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది.

# మరో అర్జున్ రెడ్డిని చూస్తారు

జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న ‘కింగ్‌డమ్’పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది.తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్స్ లో ‘కింగ్‌డమ్’ ట్రైలర్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. విజయ్ దేవరకొండ ఖాతాలో మరో ఘన విజయం చేరనుందనే భరోసాను ఈ ట్రైలర్ ఇస్తోంది. కాగా ‘కింగ్‌డమ్’ ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో కథానాయిక భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ, “నేను చేసింది ఒక్క సినిమానే అయినా.. మీరు నా మీద చూపిస్తున్న ప్రేమకు కృత్జ్ఞతలు. దర్శకుడు గౌతమ్ గారు ‘కింగ్‌డమ్’ సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. విజయ్ దేవరకొండ గారికి తన వర్క్ పట్ల ఎంతో డెడికేషన్ ఉంటుంది. ఈ సినిమా కోసం విజయ్ పడిన కష్టాన్ని త్వరలో



ప్రేక్షకులు స్క్రీన్ పై చూడబోతున్నారు. అనిరుధ్ గారు అద్భుత మైన సంగీతం అందిం చారు. నాగవంశీ గారు ఒకే సమయంలో ఎన్నో సినిమాలు నిర్మి స్తున్నా.. ప్రతి సినిమాపై ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. జూలై 31న విడుదల వుతున్న ‘కింగ్‌డమ్’ మీ అందరికీ నచ్చుతుందని, మీ హృదయం లోపల నేను స్థానాన్ని సంపాదిస్తానని ఆశిస్తున్నాను.” అన్నారు

# అందరి చూపు ఆ సినిమాపైనే

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తు ంది ఓ సినిమా. ఎలాంటి హడావిడి లేకుండా సైలెంట్ గా అడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమాకు భారీగా కలెక్షన్స్ వస్తున్నాయి. స్టార్ హీరోహీరోయిన్స్, గ్లామర్ సాంగ్స్ లేకపోయినా థియేటర్లలో సత్తా చాటుతుంది. ఇంతకీ ఈ సినిమా ఏంటో తెలుసా..? అదే మహావతార్ నరసింహా. 2025 జూలై 25న విడుదలైన యానిమేటెడ్ సినిమా ఇది. హొంబాలే ఫిల్మ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మించిన ఈ సినిమాను శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్, చైతన్య దేశాయ్ నిర్మించారు.మహా విష్ణువు దశావతారాల ఆధారంగా దాదాపు పదేళ్లపాటు వరుసగా సినిమాలు రూపొందించనున్నారు. ఈ యూనివర్స్ లో భాగంగా ఇప్పుడు అడియన్స్ ముందుకు వచ్చిన సినిమా మహావతార్ నరసింహఅశ్విన్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాకు అద్భుతమైన



స్పందన వస్తుంది. ఈ సినిమాకు ప్రస్తుతం 9.8 రేటింగ్ కలిగి ఉంది. ఇప్పటివరకు భారతీయ సినిమాల్లో అరుదైన విజయాన్ని సాధించింది. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం భాషలలో 2డీ, త్రీడీ వెర్షన్స్ లో రిలీజ్ చేశారు. సుప్రసిద్ధమైన భక్త ప్రహ్లాదుడి కథతో ఈ మూవీ కథను రూపొందించారు. నివేదికల ప్రకారం ఈ సినిమాను కేవలం రూ.4 కోట్లతో నిర్మించగా.. మొదటి రోజే రూ. 2.01 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టగా.. ప్రపం చవ్యాప్తంగా రూ.2.29 కోట్లు వసూలు చేసింది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656